విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

బుధవారం 19 నవంబరు 2025 8 పేజీలు

పేదల పక్షాన పోరాడుదాం..

రాజ్యాంగ హక్కులు కాపాడుతాం...

సీపీఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నరాజ్యాంగం కల్పించిన సంపూర్ణ హక్కులు సాధించేవరకు సీపీఐ పేదల పక్షాన నిలబడి పోరాడుతుందని, వారి ఆత్మగౌరవం కోసం రానున్న రోజుల్లో మరిన్ని అందోళనలు చేపడతామని సీపీఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలపై జరుగుతున్న దాడులను వ్యతిరేకంగా, కులగణనతో కూడిన జనగణన వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు గుంటూరు కలెక్టర్ కార్యాలయం వద్ద సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్రజా ఆందోళన సోమవారం జరిగింది. సీపీఐ జిల్లా కార్యదర్శి కోటా మాల్యాద్రి అధ్యక్షతన జరిగిన ఈ ఆందోళనలో ముప్పాళ్ళ నాగేశ్వరరావు ముఖ్యఅతిగా పాల్గొన్ని మాట్లాడారు. భారతదేశంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత, మైనార్టీ, గిరిజన, బలహీన వర్గాల మీద సామాజిక, రాజకీయ దాడులు

ప్రతి సంవత్సరం ఎక్కువవుతూ ఉన్నాయన్నారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన ఒక విశిష్ట జాతి పలు సంస్కృతులను, పలు భాషలను సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి చెందుతున్న భారతదేశ ఐక్యతని, సమగ్రతని చిచ్చుపెట్టే విధంగా బీజేపీ, ఆర్ఎస్ఎస్ విభజన రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. మణిపూర్‌లో మహిళలను వివస్త్రలుగా చేసిన దౌర్భాగ్య పరిస్థితులు ఉన్నాయన్నారు. 2022 సంవత్సరంలోనే దేశవ్యాప్తంగా దళితులపై 51వేలు దాడులు, గిరిజనులపై 9800 దాడులు జరిగాయి. కేంద్ర సామాజిక మంత్రిత్వ శాఖ విడుదల చేసిన లెక్కలు చూస్తుంటే ప్రతి సంవత్సరం ఈ దాడులు పెరుగుతూనే ఉన్నాయని, దీనికి ప్రధాన కారణం అధికారంలో ఉన్న బీజేపీ పరోక్షంగా ఇలాంటి దాడులను ప్రోత్సహిస్తోందని అన్నారు. దళితులు, మైనార్టీల నోరు నొక్కేస్తుందన్నారు. భారత రాజ్యాంగంలో ఉన్న మూల విలువలను బీజేపీ పాతరేస్తుందన్నారు. భారత రాజ్యాంగంలో ఉన్న ఫండమెంటల్ రైట్స్‌తో పాటు ఆదేశిక సూత్రాలను, సకల ప్రజానీకానికి సమానమైన ఆత్మగౌరవంతో బతికే విధంగా సమానత్వంతో జీవించ విధంగా, సామాజిక న్యాయం లభించే విధంగా హక్కులు కల్పించిందన్నారు. కానీ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పక్కన పెట్టి మోడీ రాజ్యాంగాన్ని, ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని తీసుకురావడం కోసం గత ఎన్నికల్లో 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మార్చివేస్తామని బీజేపీ ఎంపీలు చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అలాంటి బీజేపీతో మిగతా 2 లో ...

హక్కుల సాధన కోసం పోరాటం

సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు

విశాలాంధ్ర-నరసరావుపేట: భారత రాజ్యాంగం సాక్షిగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల హక్కుల సాధన కోసం నిరంతరం రాజీలేని తలకు సిద్ధం కావాలని సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు ఆయా వర్గాలకు పిలుపునిచ్చారు సీపీఐ జాతీయ సమితి సమితి పిలుప మేరకు దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలపై మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా నరసరావుపేట పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మరియు ఏరియా పార్టీ కార్యదర్శి చక్రవరం సత్యనారాయణరాజు మిగతా 2 లో ...

జనగణనలో కులగణన చేపట్టాలి

సిహెచ్. కోటేశ్వరరావు డిమాండ్

విశాలాంధ్ర-విజయవాడ: భారత రాజ్యాంగాన్ని, లౌకిక ప్రజాస్వామ్యాన్ని సజావుగా మనుగడ సాగించాలంటే జనగణనలో కులగణన చేపట్టి దళిత, గిరిజన, మైనారిటీ, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవాలను కాపాడాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు సిహెచ్. కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. దేశంలో దళితులు, గిరిజనులు, మైనారిటీ వర్గాలు, నిమ్నజాతులపై జరుగుచున్న అకృత్యాలు, మిగతా 2 లో ...

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

-మచిలీపట్నంలో సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్ర, మచిలీపట్నం : సామాజిక న్యాయం ఆత్మగౌరవం కోసం జనగణనతో పాటు కులగణన కూడా చేపట్టాలని సీపీఐ రాష్ట్ర పిలుపులో భాగంగా మంగళవారం స్థానిక ధర్నా చౌక్ వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజవర్గ కార్యదర్శి ఓడుగు చైతన్య కుమార్ మాట్లాడుతూ జనగణనతో పాటు కుల ఘనంగా చేయాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని, ఆ తర్వాతే స్థానిక ఎన్నికలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. నియోజకవర్గ సహాయ కార్యదర్శి యర్రంశెట్టి ఈశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 11 ఏళ్ల కాలంలో దళిత గిరిజన మైనార్టీ వర్గాలపై దాడులు మితిమీరి పోయాయని, దేశంలో మతోన్మాద పాలన సాగుతుందని అన్నారు. అణచివేత, అంటరానితనం కుల మత విపక్ష హింస పేట్రేగి పోతుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా మిగతా 2 లో ...

సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కాపాడాలి

విజయవాడలో సీపీఐ నిరసనలు

విశాలాంధ్ర-విజయవాడ: సామాజిక న్యాయం, ఆత్మ గౌరవం కోసం దళిత, గిరిజన మైనార్టీలపై దాడులను ఖండిస్తూ భారత్ కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన దేశ వ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా మంగళవారం విజయవాడలోని అంబేద్కర్ సామాజిక స్మృతివనం ఎదుట పార్టీ నగర సమితి ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ నిరసనలో ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు చంద్రనాయక్ విప్లవ గేయాలు ఆలపించిన అనంతరం వెనుకబడిన వర్గాలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జాతీయ కార్యదర్శి కే రామకృష్ణ, పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ పాల్గొని ప్రసంగించారు. ఈ నిరసనలో మహిళా సమాఖ్య నాయకులు పినముత్స దుర్గాభవానీ, పంచదార్ల దుర్గాంభ, విజయవాడ నగర సహాయ కార్యదర్శి లంకా దుర్గారావు, డిహెచ్‌పీఎస్ నాయకులు కరవది సుబ్బారావు, బుట్టి రాయప్ప, ఇన్సాఫ్ నాయకులు అప్సర్, నగర కార్యదర్శి వర్గ సభ్యులు కేవి భాస్కరరావు, మూలి సాంబశివరావు, కొట్టు రమణ, అప్పబోతు రాము, సంగుల పేరయ్య, కార్యవర్గ సభ్యులు తూనం వీరయ్య, కొడాలి ఆనందరావు, ఓర్సు భారతి, మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

హక్కుల సాధన కోసం పోరాటం

మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారులు వచ్చిన తర్వాత మైనార్టీల పైన మహిళ పైన దాడులు జరుగుతున్నాయని గిరిజనులకి అందాల్సినటువంటి విద్య వైద్యం అందటం లేదని వారన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం ఈ దేశంలో ఉన్నటువంటి మైనార్టీలకి రక్షణ లేకుండా పోయిందని దాడులను వెంటనే నిలబదలు చేయాలని గిరిజన పుత్రులకు మౌలిక వసతులు కల్పించాలని విద్య వైద్యం తో పాటు మౌలి మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని అని అన్నారు. ప్రజల హక్కులను కాపాడకపోతే సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దేశ వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు రొడ్డ అంజిరెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు. ఎం. నాగేశ్వరావు, వెంకయ్యకొండలు, ఏసు, ఐక్రం, ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

జనగణనలో కులగణన చేపట్టాలి

దాడులు దౌర్జన్యాలు, ధారుణ మారణకాండలను వ్యతిరేకిస్తూ మంగళవారం సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవాల కోసం పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు మైలవరం నియోజకవర్గ సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో కొత్తూరు తాడేపల్లిలో భారీ ప్రదర్శన సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న సిహెచ్. కోటేశ్వరరావు స్వయంగా నాయకత్వం వహించి, ఈ సందర్భంగా జరిగిన సభలో కోటేశ్వరరావు ప్రసంగించారు. బ్యానర్లు, ఎర్రజెండాలు చేతబట్టి దళిత, గిరిజన, మైనారిటీ, బడుగు బలహీనవర్గాల ప్రజలపై జరుగుతున్న అకృత్యాలను అరికట్టాలని జనగణనలో కులగణన తక్షణమే చేపట్టాలని, సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవాలను కాపాడాలనే పెద్ద పెట్టు నినాదాలతో వీధి వీధిన ప్రదర్శన నిర్వహించారు. గిరిజనులు, దళితులు, మైనారిటీలు, బలహీనవర్గాల వారు ముఖ్యంగా మహిళలు, పురుషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పార్టీ, విజయవాడ రూరల్ మండల కార్యదర్శి ఉప్పె నరసింహారావు, గిరిజన సమాఖ్య నాయకులు భుక్యా దేశ్యా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చిగురుపల్లి ఆసుపత్రి, మహిళాసమాఖ్య నాయకురాలు చీకటి సమాధానం, డిహెచ్పీయస్ నాయకులు యం. నాగేశ్వరావు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కాపాడాలి

దోనేపూడి సూరిబాబు, యస్‌కె అలీ, ఎ మోహన్, మూలి శిన్నారాయణ, పత్తిపాటి రాజు, కాళ్ళ చిన్నప్ప, కరోతి వెంకటేశ్వరరావు, బెరవ శ్రీనివాసు, చింతాడ పార్వతి, బోరా రామకృష్ణ, మద్దెల గుర్నాథం, కె ఆర్ ఆంజనేయులు, చీర్ల రామస్వామి, కె విజయ్, గంధవరపు వెంకట్రావు, సీహెచ్ రమణ, ఆర్ భ్రుదసు, నీలం భాగ్య బీసు శాంత తదితర నాయకులతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

జనగణనతో పాటు కులగణను చేపట్టి జనాభా ప్రాతిపదికన అట్టడుగు వర్గాల వారు అధికారంలోకి వస్తే తప్ప వారిపై దాడులు ఆగవని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ కోఆర్డినేటర్ మైనారిటీ నాయకులు అబ్దుల్ మతిన్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ఆర్ఎస్ఎస్, సంఘ పరివార్ కనుసన్నలలో భారత రాజ్యాంగ లౌకిక ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగుతుందన్నారు. కృష్ణాజిల్లా బిసి నాయకులు షేకు బోయిన సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన కులాలు ఉన్నాయని గత స్థానిక సంస్థలలో బీసీలకు కేటాయించిన స్థానాలు తగ్గించడంతో వేల సంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులను బీసీలు కోల్పోయారని ఆయన తీవ్రంగా విమర్శించారు. పక్క రాష్ట్రం అయిన తెలంగాణలో చేపట్టిన విధంగా జనగణనతో పాటు కులగలనా కూడా చేపట్టి కులాల ప్రాతిపదికన అందరికీ న్యాయం జరిగేలా చూడాలని ఆయన అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ బాలాజీకి ఆయన చాంబర్లో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మెదుమూడి రామారావు, చేనేత సంఘ నాయకులు నారాయణ రావు, కార్మిక సంఘం నాయకులు తాడిపర్తి రామకృష్ణ, నాగుల వాకలయ్య, మహిళా సంఘం నాయకులు ఓడుగు రత్నకుమారి, లక్ష్మి దుర్గ, బెల్లంకొండ రవి, గుడిసె కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

మారెమ్మ దేవాలయానికి నూతన పాలకవర్గం



విశాలాంధ్ర, విస్సన్నపేట : మండలం లోని మారెమ్మ అమ్మవారి దేవాలయానికి దేవాదాయ, ధర్మాదాయశాఖ అధికారులు నూతన పాలకవర్గాన్ని నియమించారు. సభ్యులు మంగళవారం స్థానిక అమ్మవారి దేవాలయంలో ప్రమాణస్వీకారం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధ్యక్షునిగా తేర్ల శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. మర్లకట్ల మణి, కన్నెల్లి వెంకటలక్ష్మి, గార్లపాటి నాగమణి, జొన్నాద స్వర్ణలత, చల్లా శ్రీనివాసులు, దొక్కు స్వామి, బందారు ఉదయ్‌కుమార్, కంభంమెట్టు శేషగిరిరావు, దొడ్డా వెంకటేశ్వరరెడ్డి, కావటి వెంకటేశ్వరరావులు కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు. వీరితో దేవాలయ కార్యనిర్వాహణాధికారి దుర్గాప్రసాద్ ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమానికి దేవాదాయశాఖ గన్నవరం సెక్షన్ అధికారిణి కె.వి.అనూరాధ, టీడీపీ నాయకులు రాయల సుబ్బారావు, గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు, వల్లభనేని గిరిబాబు తదితరులు హాజరయ్యారు.

రాజ్యాంగ హక్కులను కాపాడుతాం

లౌకిక పార్టీలుగా ఉన్న టీడీపీ, జనసేన లు చేరి లౌకికవాదాన్ని మంట గలుపుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్య రక్షణ, లౌకిక విలువలను రక్షించాల్సిన బాధ్యత ప్రతి ప్రజాస్వామ్యవాదిపై ఉందని, మోడీ ప్రభుత్వం చేపడుతున్న విభజన విధానాలను బహిరంగంగా ఖండించాలని పిలుపునిచ్చారు. దళిత, గిరిజన, మైనార్టీ, బలహీన వర్గాలతో పాటు అర్థికంగా అన్ని వర్గాల ప్రజలకు ఈ దేశంలో రాజ్యాంగం కల్పించిన సంపూర్ణ హక్కులు సాధించేవరకు సీపీఐ పేదల పక్షాన నిలబడి పోరాడుతుందన్నారు. ఈ ఆత్మగౌరవం కోసం రానున్న రోజుల్లో మరిన్ని ఆందోళనలు చేసి పేదల ఐక్యం చేసి రాజ్యాంగ హక్కులను కాపాడతామని ఈ సందర్భంగా తెలియజేశారు. తిరుపతి వెంకటేశ్వర స్వామి గర్భాలయంలో జరిగిన సంఘటనకు సంబంధించిన అవాస్తవ వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండనీయమని అన్నారు. గర్భాలయంలో తగిలిన దెబ్బ రక్తంగా మారి శేషాచలం అడవుల్లో పడుతూ అవి ఎర్రచందనం చెట్లుగా పెరిగాయి అని అనే విచిత్ర మైన కథ చెప్పి ఆయనకు ఆయనే కించపరుచుకుంటున్నారని ఎద్దేవా చేశారు. సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ నరేంద్రమోడీ పాలనలో మతోన్మాదం, కులవివక్ష, హింస భయానక స్థాయికి చేరాయని విమర్శించారు. సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం కోసం రాజ్యాంగం కల్పించిన సమానత్వం, సౌభ్రాతృత్వం విలువలను ఆర్ఎస్ఎస్, సంఘపరివార్ శక్తులు దెబ్బతీస్తున్నాయన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలపై దాడులు అధికమయ్యాయన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల హక్కుల రక్షణమే ధ్యేయంగా సీపీఐగా రాబోయే రోజుల్లో పోరాటాలు చేస్తామని తెలిపారు. జగనణతో పాటే సమగ్ర కులగణన నిర్వహించి, జనాబా దామాషా నిష్పత్తి ప్రకారం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ దేశంలో దళిత, గిరిజన, మైనారిటీలపై పెరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా జనగణనలో కులగణన చేపట్టి, బీసీలకు స్థానిక సంస్థల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యద మేడా హనుమంతరావు, నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల సత్యనారాయణ, ముప్పాళ్ళ శివశంకరరావు, రామిశెట్టి ఆదేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రెంటాల కుమారి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జంగాల చైతన్య, కార్యదర్శి వలి, జిల్లా సమితి సభ్యులు కంచర్ల కాశయ్య, జాలాది జాన్ బాబు, అన్నవరపు ప్రభాకర్, పీవీ జగన్నాథం, విరిగినేని వెంకటేశ్వరరావు, నూతలపాటి చిన్న, సోమేపల్లి వీరాంజనేయులు, ఆకిటి రామచంద్రుడు, కె.విటల్ రెడ్డి, చెవుల పున్నయ్య, సత్యానందం పాల్గొన్నారు.

వెనుకబడిన వర్గాలపై మితిమీరుతున్న దాడులు

విశాలాంధ్ర-విజయవాడ: మోదీ పాలనలో 11 సంవత్సరాల నుండి దళిత గిరిజన మైనారిటీ వర్గాలపై దాడులు మితిమీరిపోతున్నాయని మహిళా సమాఖ్య ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సీహెచ్ దుర్గా కోటేశ్వరరావు తెలిపారు. సీపీఐ జాతీయ సమితి ఇచ్చిన పిలుపుమేరకు జి కొండూరు మండలం కవులూరు గ్రామంలో మంగళవారం సామాజిక న్యాయం సమానత్వం ఆత్మ గౌరవం కోసం జనగణనలో కుల గణన చేపట్టాలని కోరుతూ ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ ఎన్టీఆర్ జిల్లా నాయకులు బుడ్డి రమేష్, సీహెచ్ దుర్గా కోటేశ్వరరావు లు పాల్గొని ప్రసంగించారు. దేశంలో మతోన్మాదుల పాలన సాగుతుందని అణచివేత అంటరానితనం కుల మత వివక్షత హింస లు పెరిగిపోతున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. నోట్ల రద్దు అదాని, అంబానీ లకు ప్రభుత్వ ఆస్తులను కట్టబెట్టడం బ్యాంకులకు భారీ మొత్తంలో బకాయిలు ఉన్నప్పటికీ లక్షల కోట్లు రూపాయలు బ్యాంకు రుణాలుగా తిరిగి ఇవ్వడం విజయ్ మాల్యా నీరవ్ మోడీలను బ్యాంకు రుణాలు పెద్ద మొత్తంలో ఎగ్గొట్టినప్పటికీ వారు విదేశాలకు పారిపోవడానికి సహకరించటం జరిగిందని అన్నారురు ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం, మహిళా సమాఖ్య, వ్యవసాయ కార్మిక సంఘం లకు చెందిన దనేకుల శ్రీను, కే బెంజిమెన్, కే ప్రసాద్, సిహెచ్ కుటుంబరావు, చల్లా వెంకయ్యమ్మ ,వెంకాయమ్మ, షేక్ అజీమ్, ఎండి జిలాని ,పటాన్ బిల్డర్, బేగం షేక్ ,జరీనా షేక్ ,ఖాజాబీ, లక్ష్మీ కుమారి తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలో జపాన్ బృందం డ్రమ్ టావో ప్రదర్శన

విశాలాంధ్ర-విజయవాడ: ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన జపాన్ బృందం విజయవాడలో ఆకట్టుకునే లైవ్ ప్రదర్శనతో తన భారతదేశ ప్రయాణాన్ని కొనసాగించింది.షిల్లాంగ్‌లోని చెర్రీ బ్లోసమ్ ఫెస్టివల్‌లో తన ఉత్సాహ భరితమైన ప్రదర్శన నుండి తాజాగా 14 రోజులపాటు భారతదేశంలో పలు నగరాల్లో డ్రమ్ టావో లైవ్ ప్రదర్శన నిర్వహిస్తున్నట్టు డ్రమ్ టావో ప్రతినిధుల బృందం తెలిపింది. ఈ మేరకు నగరంలోని పీవీపీ మాల్ లో మంగళవారం సాయంత్రం టయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకేఎం) డ్రమ్ టావో లైవ్ ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ ప్రదర్శన డ్రమ్ టావో యొక్క 14-నగరాల భారత పర్యటనలో మరో మైలురాయిగా నిలిచిందన్నారు. భారత్, జపాన్ మధ్య కళాత్మక బంధం, దీర్ఘకాల సాంస్కృతిక సంబంధాలను వేడుక చేసుకునే లక్ష్యంతో ఇది నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తన శక్తివంతమైన టైకో డ్రమ్మింగ్, కచ్చితమైన సమకాలీకరణ, దృశ్యపరంగా అద్భుతమైన స్టేజ్ ప్రెజెంటేషన్‌కు ప్రసిద్ధి చెందిన ఈ బృందం, ఎలక్ట్రిఫైయింగ్ సౌండ్, డైనమిక్ మోషన్‌తో నిండిన సాయంత్రం వేళను ఆస్వాదించేలా 4 వేల మందికి పైగా ఉత్సాహభరితమైన ప్రేక్షకులను ఆకర్షించింది.

కంచికచర్లలో నిధులు దుర్వినియోగానికి పాల్పడిన ముగ్గురి సస్పెండ్ : డీపీఓ

విశాలాంధ్ర-కంచికచర్ల : కంచికచర్ల గ్రామ పంచాయతీలో నిధులు దుర్వినియోగానికి పాల్పడిన ముగ్గురు సిబ్బంది సస్పెండ్ చేస్తూ డిపిఓ లావణ్య. .ఉత్తర్వులు జారీ చేసింది. రూ.24.41లక్షల నిధులు గోల్‌మాల్‌పై సమగ్ర విచారణచేసి, వివరాలు తెలిపారు. కంచికచర్ల గ్రామ పంచాయతీలో నిధులు దుర్వినియోగానికి పాల్పడిన జూనియర్ అసిస్టెంట్ షేక్ నాగులు, బిల్ కలెక్టర్ జంగం వెంకట గుప్తా, జూనియర్ అసిస్టెంట్ ఇల్లా సుబ్బారావులను సస్పెండ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామ పంచాయతీ సిబ్బంది బదిలీల్లో భాగంగా జూనియర్ అసిస్టెంట్ షేక్ నాగులు మీరా ప్రస్తుతం గండ్రాయి పంచాయతిలో పనిచేస్తుండగా, బిల్ కలెక్టర్ జంగం వెంకట గుప్తా పెనుగంచిప్రోలు గ్రామ పంచాయతీలోనూ, జూనియర్ అసిస్టెంట్ ఇల్లా సుబ్బారావు చిల్లకల్లు గ్రామపంచాయతీలోనూ పనిచేస్తున్నారు. కంచికచర్ల గ్రామ పంచాయతీలో 24.41లక్షల రూపాయల నిధులు గోల్ మాల్ పై విజయవాడ డివిల్ పిఓ ఎన్ఎల్వి రాఘవన్ కంచికచర్ల పంచాయతీ కార్యాలయంలో గత నెల అక్టోబర్ 17న విచారణ జరిపారు. ప్రజల నుండి వివిధ రకాల పన్నుల రూపంలో వసూలు చేసిన నిధులతో పాటు పంచాయితీకి రాబడిన వివిధరకాల సొమ్ము 24.41 లక్షల రూపాయల నిధులు దుర్వినియోగం అయినట్లు డి ఎల్ పి ఓ రాఘవన్ నిర్ధారించారు.

కంచికచర్ల గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కాలంలో నిధులు దుర్వినియోగానికి పాల్పడిన కంచికచర్ల పంచాయతీ అప్పటి జూనియర్ అసిస్టెంట్ షేక్ నాగులు, బిల్ కలెక్టర్ జంగం వెంకట గుప్తా, జూనియర్ అసిస్టెంట్ ఇల్లా సుబ్బారావులపై చర్యలకు డివిల్ పి ఓ రాఘవన్ జిల్లా ఉన్నతాధికారు లకు సిఫార్సు చేసారు. నిబంధనలకు విరుద్ధంగా ముగ్గురు ఉద్యోగులు వివిధ రకాల పన్నుల రూపంలో రాబడిన సొమ్ము పంచాయితీకి జమ చేయకుండా నిధులు దుర్వినియోగం చేశారని విచారణలో నిధులు దుర్వినియోగం చేసినట్లు నిర్ధారణ అయ్యింది. డీఎల్‌పిఓ ఓ రాఘవన్ సిఫార్సులు పరిశీలించిన డిపిఓ నిధులు దుర్వినియోగంపై సరైన ఆధారాలు ఉండటంతో ముగ్గురు పంచాయతీ సిబ్బందిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కంచికచర్ల గ్రామపంచాయతీలో నిధులు దుర్వినియోగం నిర్ధారణ కావడం, ముగ్గురు సిబ్బందిని సస్పెండ్ చేశారనే విషయం ఈ ప్రాంతంలో కలకలం రేపింది. కాగా కంచికచర్ల గ్రామపంచాయతీలో గత పది సంవత్సరాల కాలంలో జరిగిన పన్నుల వసూళ్లు, పంచాయితీకి రాబడిన సొమ్ము, వివిధ పద్దులపై పెట్టిన ఖర్చులు, లావాదేవీలపై సమగ్ర విచారణ జరపాలని ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు.

అంతర్ జిల్లా నేరగాడికి చెక్ పెట్టిన పోలీసులు

విశాలాంధ్ర-పమిడిముక్కల: అంతర్ జిల్లాలలో రాత్రి పూట ఇళ్లల్లో, దేవాలయా లలో, రైల్వేస్టేషన్ లలో దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్థుడు కడియాల శ్రీధర్‌ని పమిడిముక్కల పోలీసులు చాకచక్యం గా పట్టుకున్నారని గుడివాడ ఇన్చార్జి డిఎస్పీ సిహెచ్.శ్రీనివాసరావు తెలిపారు. ఎస్పీ ఆదేశాలతో డిఎస్పీ ఆధ్వర్యంలో నేరస్థుడు తాడంకి పాఠశాల సమీపంలో బైక్ పై వెళ్తుతూ పోలీసులు చూసి పారిపోతుండగా ఎస్ఐ శ్రీను సిబ్బంది వెంబడించి పట్టుకోవడంతో అతని వద్ద మూట విప్పి చూడగా రూ.రెండు లక్షలు విలువ చేసే 20 గ్రాముల బంగారం, రెండు బైక్‌లు నగదు రూ.10,250 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నేరస్థుడిది పశ్చిమగోదావరిజిల్లా, తాడేపల్లిగూడెం మండలం, మిలటరీ మాధవరం కిచెందినవాడని విలాసాలకు అలవాటు పడి సులభంగా సంపాదన మోజులో అంతర్ జిల్లా దొంగతనాలకు పాల్పడుతున్నాడని, విచారణ లో ఇటీవల మంటాడ శివాలయం లో హుండీ దొంగతనం రైల్వేలో, పశ్చిమ తిరుపతి లో దొంగతనం చేసినట్టు వెల్లడించాడని తెలిపారు. ఇతనిపై జిఆర్పి 13కేసులు ఉన్నాయని తెలిపారు. దీనిపై అత్యంత ప్రతిభ కనపరచిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఐ వై.చిట్టిబాబు ఎస్ఐ శ్రీను సిబ్బంది పాల్గొన్నారు.

ఏసీ కోచ్‌లలో సెల్‌ఫోన్లు చోరీ చేస్తున్న బెడ్ రోలర్ అరెస్ట్

-రూ.6 లక్షల విలువైన 26 సెల్‌ఫోన్లు స్వాధీనం

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రైళ్లలోని ఏసీ కోచ్‌లలో బెడ్ రోలర్ గా పనిచేస్తు ప్రయాణికులు నిద్రించిన సమయంలో వారి సెల్‌ఫోన్లను చోరి చేస్తున్న నిందితునితో పాటు అతనికి సహకరించిన వ్యక్తిని గుడివాడ రైల్వే పోలీసులు అరెస్టు చేసి అతని వద్ద నుంచి 23 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం రైల్వే ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీఆర్పీ డీఎస్పీ జి.రత్నరాజు వివరాలను తెలియజేస్తూ అనంతపురంకు చెందిన భాసర్‌రెడ్డి ఈ నెల 13న ధర్మవరం -మచిలీపట్నం రైలులో ప్రయాణిస్తుంగా తన సెల్‌పోన్ గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు గుడివాడ జీఆర్పీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అదే రైలులో మరో బాధితుడు తన పోన్ కుడా పోయిందని ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. రైళ్లలో వరుసగా సెల్‌ఫోన్లు చోరీకి గురైన సంఘటలు జరుగుతుండటంతో జీఆర్పీ లైన్ ఇన్స్పెక్టర్ ఎం.వి దుర్గారావు,ఆర్పీఎఫ్ ఇన్స్‌పెక్టర్ ఫతే ఆలీబేగ్ సంయుక్త ఆధ్వర్యంలో సిబ్బంది ప్రత్యేక బృందాలుగా దర్యాప్తు చేపట్టారు. అందుబాటులోని సీసీ టీవీలను పర్యవేక్షించడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చోరీలకు పాల్పడిన గుంటూరుజిల్లా తెనాలికి చెందిన షేక్ కరీముల్లా రైళ్లలోని ఏసీ కోచ్లలో బెడ్ రోలర్‌గా పనిచేస్తున్నాడు. సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో రాత్రుళ్లు ప్రయాణికులు నిద్రించిన సమయంలో అదను చూసి వారి సెల్‌ఫోన్లను చోరి చేసి అనంతపురంకు చెందిన తన స్నేహితుడు ఆంథోని చిన్నప్పకి అందించి తరలించేవాడు వాటిని విక్రయించగా వచ్చిన డబ్బులతో వారు జల్సాలు చేసుకునేవారు. వీరి కదలికపై నిఘా పెట్టిన గుడివాడ జీఆర్పీ పోలీసులు ఇటీవల చోరీ కేసులోని ఒక ఐఫోన్‌తో పాటు, రెండు వివో సెల్‌ఫోన్లతో పాటుగా ఇప్పటి వరకు వారు చోరీ చేసిన మొత్తం రూ.6 లక్షల విలువైన 26 సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసును త్వరతగతిన చెధించిన జీఆర్పై, ఆర్పీఎఫ్ సిబ్బందిని రైల్వే డీఎస్పీ రత్నరాజు ప్రత్యేకంగా అభినందించారు. ఇద్దరు నిందితులను గుర్తించి గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద తిరుగుతున్న నిందితులను అరెస్టు చేసి వారి నుంచి చోరీ చేసిన సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

సైబర్ మోసగాల బారిన పడొద్దు : సీఐ

విశాలాంధ్ర, మైలవరం : మైలవరంలోని కెనరా బ్యాంకులో విజయవాడ సిటీ ఆదేశాల మేరకు సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం డిజిటల్ అరెస్ట్,సైబర్ మాసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రస్తుతం డిజిటల్ ట్రాన్సాక్షన్స్ ఎక్కువగా చేస్తున్న సమయాలలో సైబర్ మోసగాళ్లు వివిధ చెడు మార్గాలను ఎన్నుకొని ప్రజల వద్ద నుండి అధిక మొత్తంలో సొమ్మును దోచుకుంటున్నారని అవగాహన కలిగిఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

డిజిటల్ మోసాలపై అప్రమత్తం : ఎస్ఐ

విశాలాంధ్ర వీరులపాడు : సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ అభిమన్యు అన్నారు. మంగళవారం మండలంలోని జుజ్జూరు ఇండియన్ బ్యాంకు బ్యాంకు సిబ్బందికి, వినియోగదారులకు డిజిటల్ మోసాలు వాటి పట్ల అనుసరించాల్సిన విధానాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో సాంకేతికత ను ఉపయోగించి సైబర్ నేరగాళ్లు విద్యాధికులను సైతం బురిడీ కొట్టిస్తున్నారని అన్నారు. అసలు డిజిటల్ అరెస్ట్ అనేటటువంటిదే ఉండదని దీనిని ప్రజలు గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై బ్యాంకు ఉద్యోగులకు అవగాహన

విశాలాంధ్ర-తిరువూరు: అన్ని బ్యాంకులలో మంగళవారం సైబర్ నేరాలపై అవగాహన సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సెషన్‌లో, డిజిటల్ అరెస్టులు, ఆన్‌లైన్ మోసాలు ఇతర సైబర్ సంబంధిత బెదిరింపుల గురించి బ్యాంక్ ఉద్యోగులకు వివరించారు.ముఖ్యమైన సమాచారం,భద్రతా మార్గదర్శకాలతో కూడిన కరపత్రాలను కూడా పంపిణీ చేసి, సిబ్బంది అందరికీ వివరించారు. ఎస్ఐ సత్యనారాయణ, బ్యాంక్ మేనేజర్, ఇతర బ్యాంకు మేనేజర్లు సహ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి : సీఐ

విశాలాంధ్ర-గుడివాడ : మత్తు పదార్థాలు, డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలని 1టౌన్ సిపి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో డ్రగ్స్ వాడకం దుష్పరిణాలపై జరిగిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న వన్‌టౌన్ సి.ఐ. కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు తమ పిల్లల నడవడికను గమనిస్తూ ఉండాలని, 15-25 ఏళ్ళలోపు యువత ఎక్కువగా మత్తుకు బానిసలవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డ్రగ్ ఇన్స్పెక్టర్ జయలక్ష్మి, ఆకర్ష ఫౌండేషన్ సైకాలజిస్ట్ జగదీష్, ఎన్.వై.కె.మెంబర్ ఏ.స్వేత, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్.కుమార్, పాలక వర్గ ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె.ప్రసాద్, సెక్రటరీ, కరెస్పాండంట్ కె.ఎస్.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్.పద్మజ, ఎన్.సి.సి. విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : స్వయం సహాయక బృందాల మహిళలకు సఖి సురక్ష ద్వారా ఉచిత వైద్య, క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తున్నామని నగరపాలక సంస్థయూసిడి పీవో వెంకటనారాయణ తెలిపారు. నగరపాలక సంస్థ అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మంగో మార్కెట్ విఎంసి కల్యాణ మండపం, ఐవి ప్యాలెస్, పటమట హైస్కూల్ రోడ్ వద్ద ఉన్న కనకమేడల రవీంద్ర కుమార్ కళ్యాణ మండపంలో సఖి సురక్ష ఆరోగ్య శిభిరాలను నిర్వహించారు. మెప్మా ఆధ్వర్యంలో ప్రభుత్వం స్వయం సహాయక బృందాల్లో 35 ఏళ్లు దాటిన మహిళల కోసం సమగ్ర హెల్త్ క్యాంపులను నిర్వహిస్తూ, అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నవంబర్ 15న ప్రారంభించారని, నవంబర్ 20 వరకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేకంగా థైరాయిడ్, హిమోగ్లోబిన్ మూడు రకాల క్యాన్సర్ పరీక్షలు ఇర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఎక్స్‌పర్ట్ జి.ఎస్ సుజాత, సి.డి.ఒలు శ్రీకాంత్, జగదీశ్వరి, ఉమామహేశ్వరి, సిఎల్ఆర్‌పిలు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై దృష్టి : ఎమ్మెల్యే వెనిగండ్ల

విశాలాంధ్ర - గుడివాడ : ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ యంత్రాంగమంతా ప్రత్యేక చొరవతో పని చేయాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మంగళవారం స్థానిక ఏలూరురోడ్డలోని టిడిపి కార్యాలయంలోని ప్రజావేదికలో వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే వెనిగండ్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యానికి తావు లేకుండా పనిచేస్తుందన్నారు. అభివృద్ధి పనులకు సాంకేతిక అవాంతరాలు తలెత్తితే ఉన్నతాధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో నూతనంగా 12 పిహెచ్సిలు మంజూరు అయ్యాయన్నారు. ఈ సమావేశంలో ఎంపిడివోలు విష్ణుప్రసాద్, ఇమ్రాన్, మల్లీశ్వరి, హౌసింగ్ ఈ.ఈ శివప్రసాద్, ఏఈలు పృధ్వీ, సురేంద్ర, సాయిపవన్, నాగేశ్వరరావు, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ పట్టణా, రూరల్, నందివాడ మండలాల టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళి, దానేటి సన్యాసిరావు, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, నిమ్మగడ్డ సత్యసాయి, రాధాకృష్ణ, పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య భద్రతకు వీఎంసీ నోటీసులు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విద్యా సంస్థలు, ఆసుపత్రులు, క్రీడా సముదాయాలు, బస్ స్టాండ్‌లు, డిపోలు, ఇంటర్-స్టేట్ బస్ టెర్మినల్స్, రైల్వే స్టేషన్‌లకు నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం వీధి కుక్కలు ఆ ప్రాంగణంలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని మంగళవారం నోటీసులు జారీ చేసినట్లు చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ పరిధిలోని విద్యాసంస్థలు, ఆసుపత్రులు, క్రీడా సముదాయాలు, బస్ స్టాండ్‌లు, డిపోలు, రైల్వే స్టేషన్ల ప్రాంగణాల్లోకి ఎలాంటి వీధి కుక్కలు రాకుండా కంచె ఏర్పాటు ఏర్పాటు చేయాలని, వీధి కుక్కలు లోపలకి ప్రవేశించకుండా వారే బాధ్యత వహించాలని, ఆయా ప్రాంగణాలు, ప్రదేశాల్లో ఎలాంటి ఆహార పదార్థాలు విచ్చలవిడిగా వేయకుండా, నగరపాలక సంస్థ వీధి కుక్కలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 61 ఆహార కేంద్రాల్లోనే ఆహారం పెట్టాలని తెలిపారు. నోటీసు అందిన 10 రోజుల్లో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తెలుపబడిన ఏర్పాట్లన్నీ ఏ సంస్థ వారు వారే ఏర్పాటు చేసుకోవాలని జారీ చేసిన నోటీసులో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సోమశేఖర్‌రెడ్డి, ప్రజా ఆరోగ్యం సిబ్బంది పాల్గొన్నారు.

పచ్చదనం పరిశుభ్రతపై ఒకరోజు శిక్షణ

విశాలాంధ్ర పెదపారుపూడి : పచ్చదనం పరిశుభ్రత పై స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ సర్పంచులకు, కార్యదర్శిలకు ఒకరోజు శిక్షణ ఎంపీడీవో జె. విమాదేవి అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధనకు గ్రామస్థాయిలో ప్రజా ప్రతినిధులు పంచాయతీ కార్యదర్శులు సమన్వయముతో పనిచేసి క్లీన్ %౮% గ్రీన్ గ్రామాలుగా తీర్చిదిద్దాలని మంగళవారం అన్నారు.అలాగే ప్రతి వ్యక్తి ఇంటి పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. గ్రామాలలో రోడ్లు, ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటాలని అన్నారు. మానవ జీవితంలో ఆరోగ్యవంతులుగా ఉండటానికి పచ్చదనం పరిశుభ్రత ఎంతో ఉపయోగమని ఎంపీడీవో వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వంగ శ్రీనివాస్ (వంశీ), పంచాయతీ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు భోజనం శుభ్రంగా పెట్టండి

విశాలాంధ్ర -కంచికచర్ల : ఆహార భద్రత చట్టం స్ఫూర్తికి అనుగుణంగా అధికారులు సిబ్బంది అడుగులు వేసేలా ఫుడ్ కమిషన్ పనిచేస్తున్నదని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ సిహెచ్ విజయ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. విజయప్రతాపరెడ్డి కంచికచర్లలో మంగళవారం విస్తృతంగా పర్యటించారు. కంచికచర్లలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహాన్ని ఉదయాన్నే సందర్శించి కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్ తదితరాలు పరిశీలించారు. ఆహార కమిషన్ చైర్మన్ వెంట డివైఈవో శ్యాంసుందర్, సివిల్ సప్లైస్ ఆఫీసర్ పాపారావు, సివిల్ సప్ల మేనేజర్ సతీష్, ఏఎస్ఓ లక్ష్మినారాయణరెడ్డి, ఏఎస్ డబ్ల్యూ ఓ ఇశ్రాయేల్, సీడీపీఓ లక్ష్మీ భార్గవి, ఏ బి సి డబ్ల్యు ఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అన్ని బ్యాంకుల్లో సైబర్ సురక్ష

విశాలాంధ్ర - విజయవాడ (క్రైమ్): డిజిటల్ అరెస్ట్ అనేది లేనేలేదు, ఆన్ లైన్ మోసాలపై జాగ్రత్తగా ఉండండి, సైబర్ నేరాలపై ఎన్టీఆర్ జిల్లా పోలీసులు ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజ శేఖర బాబు ఆధ్వర్యంలో నగరంలోని అన్ని బ్యాంకుల్లో విస్తృతంగా సైబర్ సురక్షా కార్యక్రమం నిర్వహించారు. నగరంలో ఉన్న 227 బ్యాంకుల్లో పోలీసు అధికారులు, సైబర్ చట్టాలపై శిక్షణ పొందిన సిబ్బంది బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ డిజిటల్ అరెస్ట్ అనేదే లేదని స్పష్టం చేస్తూ, వీడియోకాల్స్ ద్వారా బెదిరింపులకు భయపడవద్దని సూచించారు. సీబీఐ, పోలీస్, కస్టమ్స్, ఈడీ, జడ్జీలు వీడియోకాల్స్ ద్వారా ఎవరినీ అరెస్టు చేయరని తెలిపారు. ఏదైనా మోసం జరిగితే వెంటనే 1930 లేదా సమీప పోలీసులను సంప్రదించాలని సూచించారు. అలాగే, ఆన్ లైన్ పెట్టుబడుల మోసాలపై కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలిపారు. ఫేస్‌బుక్, టెలిగ్రామ్, వాట్సాప్, ఇన్‌స్టా వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలలో వచ్చే పెట్టుబడి ప్రకటనలు నమ్మకూడదని, సరైన డీమ్యాట్ అకౌంట్ లేకుండా పెట్టుబడులు పెట్టొద్దని ఖాతాదారులకు అవగాహన కల్పించారు.

నేడు దివ్యాంగులకు ఉచిత ఉపకరణాల నిర్ధారణ పరీక్షలు

విశాలాంధ్ర, మైలవరం : ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం,జి కొండూరు మండలం, రెడ్డిగూడెం మండలాలలోని 18 సంవత్సరాల లోపు ఉండి సదరం సర్టిఫికెట్ విద్యార్థులు తమ పాఠశాలలో నమోదు చేసిన దివ్యాంగుల చిన్నారులకు ఉచిత ఉపకారణాల నిర్ధారణ పరీక్షలు మైలవరం లోని లక్కిరెడ్డి హనిమిరెడ్డి హైస్కూల్ ప్రాంగణం నందు ఈ నెల 19వ తారీఖున జరుగునని ఎన్టీఆర్ జిల్లా సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎం రజనీకుమారి తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

CHANGE OF SURNAME

I, **MOHAMMAD SALEEM** (Old Surname), S/o. Babu Mohammed, R/o. D.No. 27-6-86, Krishna Estates, Prakasam Road, Governorpet, Vijayawada - 520 002, A.P.

I have changed my Surname (Old Surname **MOHAMMAD** to **MOHAMMED** (New Surname). Hereafter my Surname is known as **MOHAMMED.**

CHANGE OF NAME

I, JONNAKUTI SHOWN KUMAR (Old Name), **S/O. JONNAKUTI SYAM SUNDAR (LATE),** Resident of D.No.32-11-50/5A, Gummadivari Street, Mogalrajpuram, Vijayawada, NTR Dist, Andhra Pradesh. I have Changed my name as **JONNAKUTI SHAN KUMAR** (New Name), **S/o. JONNAKUTI SYAM SUNDAR (LATE),** Hereafter my name is Known as **JONNAKUTI SHAN KUMAR** (New Name), **S/o. JONNAKUTI SYAM SUNDAR (LATE),** for all purposes.

కులగణనకు సీపీఐ ఆందోళనలు

అడ్డాడ ప్రసాద్ బాబు

విశాలాంధ్ర-చల్లపల్లి : జన గణనతో పాటు కుల గణన కూడా నిర్వహించాలని సీపీఐ కృష్ణా జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్‌బాబు పేర్కొన్నారు. సీపీఐ రాష్ట్ర పిలుపులో భాగంగా చల్లపల్లిలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద పార్టీ నాయకులతో కలసి ఆందోళన నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ శ్రీలతకు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోదీ అధికారంచేపట్టిన 11 ఏళ్లకాలంలో దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలపై దాడులు మితిమీరిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో మతోన్మాద పాలన సాగుతోందని, అణిచివేత, అంటరానితనం, కుల, మత వివక్షత, హింస పేట్రేగిపోతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ కనుసన్నలలో భారత రాజ్యాంగ, లౌకిక, ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తున్నారన్నారు. రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులు సామాజిక న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వానికి పాతర వేస్తున్నారని దుయ్యాబట్టారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో- 2023 నివేదిక ప్రకారం, షెడ్యూల్డ్ కులాల (ఎస్సి) వారిపై జరిగిన నేరాలకు 57,789 కేసులు: షెడ్యూల్డ్ తెగల (ఎస్టి) వారిపై జరిగిన నేరాలకు 12,960 కేసులు నమోదవ్వగా, మహిళలపై 4.48 లక్షల నేరాలు నమోదవ్వడం విచారకరమన్నారు. ఈ ఘోరాలు ప్రతి ఏటా పెరగడం ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ఇటీవల భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్‌పై సనాతనవాది దాడికి పాల్పడిన ఘటన ఒక మచ్చుతునక మాత్రమేనని, మోడీ పాలనలో ఎస్సి, ఎస్టి, మైనార్టీలకు రక్షణ ప్రశ్నార్ధకమైందని ఆవేదన వ్యక్తం చేశారు. అణగారిన వర్గాల హక్కులు హరించబడుతున్నాయని, ప్రశ్నించే వారిపై మతోన్మాదులు దాడులకు, హత్యలకు తెగబడుతున్నారన్నారు. గిరిజనుల పొట్టకొట్టేలా, అడవిబిడ్డల హక్కులను హరించేలా అడవులను, సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టేందుకు పాలకులు కుట్రలు, కుయుక్తులు పన్నుతున్నారని తెలిపారు. ఈ విధానాలు సమాజానికి, దేశానికి అత్యత ప్రమాదకరంగా పరిణమించాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నక్కా శ్రీను, పెనుమత్స రాజారత్నం, అల్లూరి బాబురావు, గోగినేని రత్తయ్య, హర్ష వర్ధన్, ఎస్. శ్రీనివాసరావు, సిద్దా బత్తుల వాసు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పాలనలో దాడులు ఎక్కువయ్యాయి

రామచంద్ర జోషి

విశాలాంధ్ర-గన్నవరం : జనగణనతో పాటు కుల గణన చేయాలని సీపీఐ గన్నవరం నియోజకవర్గ కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్రజోషి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్ర పార్టీ ఆదేశాల ప్రకారం గన్నవరం సీపీఐ ఆధ్వర్యంలో గన్నవరం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామచంద్ర జోషి మాట్లాడుతూ బీజేపీ 11 ఏళ్లు పాలనలో దళిత గిరిజన మైనార్టీ వర్గాల్లో దాడులు ఎక్కువయ్యాయని దేశంలో మతోన్మాదం పాలన కొనసాగుతుందని విమర్శించారు. రాష్ట్రంలో జనాభా లెక్కలతో పాటు కులగణన చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కుల గణణ చేసి రిజర్వేషన్లు చట్టసభల్లో ఆమోదించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు, అధ్యక్షుడు కార్యవర్గ సభ్యులు ముక్కామల ఉమామహేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు కట్టవరపు విజయరావు, చాగంటిపాటి వెంకటేశ్వరరావు, నూతక్కి రామ్మోహన్‌రావు, కట్టవరపు మోహన్‌రావు, తిరివిది నాగేశ్వరావు, ఎన్ శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

హక్కుల కోసం ఐక్యంగా పోరాడదాం

విశాలాంధ్ర-తిరువూరు: సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు జనగణలో కులగణన చేపట్టాలని సామాజిక న్యాయం ఆత్మగౌరం తదితర అంశాలపై దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమానికి సీపీఐ మంగళవారం సుంకర వీరభద్ర భవనం నుంచి స్థానిక కూడలి బోసుమ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బోసు బొమ్మ సెంటర్లో నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తూము కృష్ణయ్య, ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఎస్‌కె నాగుల్‌మీరా, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళిత బహుజన గిరిజనులు మోదీ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాటం చేయాలని అన్నారు. సామాజిక న్యాయం ఆత్మగౌరవం జనగణనలో కుల గణన చేపట్టాలని కోరారు. సీపీఐ జాతియ సమితి పిలుపుమేరకు జనగణలో కులగనన చేపట్టాలని సామాజిక న్యాయం ఆత్మగౌరవం తదితర అంశాలపై ఈ దేశ వ్యాప్తంగా ఈ కార్యక్రమం జరుగుతుందని వారు అన్నారు.

సమావేశాలకు ఎందుకు హాజరుకారు

విశాలాంధ్ర-గంపలగూడెం : ప్రజా ప్రతినిధులు అన్న గౌరవం లేదు వారికి కనీస గౌరవ వేతనం కూడా లేదు మండల పరిషత్ సమావేశాలకు ఎలా హాజరు కావాలి, ఎందుకు హాజరు కావాలని గంపలగూడెం జడ్పిటిసి సభ్యులు కోట. శామ్యూల్ మంగళవారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీటీసీ సభ్యులుగా ఎన్నికైన నాటి నుంచి నేటి వరకు వారికి గౌరవ వేతనం లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురవుతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించిగౌరవ వేతనం మంజూరు చేసి గౌరవించాలని, లేదా మండల పరిషత్ నిధుల నుంచైనా వారికి వేతనం చెల్లించాలని ఆయన సభ దృష్టికి తీసుకువచ్చారు. జడ్పిటిసి సభ్యులకు జిల్లా పరిషత్ నిధుల నుంచి గౌరవ వేతనం అందజేస్తున్నారని ,అలానే మండల పరిషత్ లో కూడా గౌరవ వేతనం అందజేయాలని కోరారు. ఎంపీపీ గోగులమూడి. శ్రీలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తహశీల్దార్ రాజకుమారి, ఎంపీడీవో టి.సరస్వతి, అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు సహకార సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

గ్రామాలను పచ్చదనం పరిశుభ్రతగా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర, కూచిపూడి : పరిశుభ్రమైన పచ్చని గ్రామంగా తీర్చిదిద్దుకోవటానికి ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో కృషిచేసి జిల్లాలో మండలాన్ని అగ్రగామిగా నిలపాలని మొవ్వ ఎంపీడీవో దయాల సుహాసిని పిలుపునిచ్చారు. మొవ్వ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం క్లీన్ అండ్ గ్రీన్ పై సర్పంచులకు, ఉపసర్పంచులకు, పంచాయతీ కార్యదర్శుల శిక్షణ కార్యక్రమంలో ప్రసంగించారు. ఎంపీపీ కొండేటి ఇందిర అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో త్రినాథ్, విశ్రాంత డిప్యూటీ ఎంపీడీవో ఎంఎస్ కే పరమాత్మ తదితరులు పాల్గొనగాపలువురు గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నాట్య శిల్పారామంలో మహిళల కోలాట భజన

విశాలాంధ్ర, కూచిపూడి : కార్తీక మాసం ముగింపు సందర్భంగా కార్తీక నృత్యోత్సవంలో భాగంగా నాట్య క్షేత్రమైన కూచిపూడి శిల్పారామంలో నిర్వహించిన మహిళా కోలాట భజనా కార్యక్రమం పండిత పామర్రు సైతం ఉర్రూతలూగించింది. కూచిపూడి నాట్య శిల్పారామం నిర్వాహకులైనకేంద్రసంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత, కళారత్న డాక్టర్ వేదాంతం రాధేశ్యాం ఆధ్వర్యంలో శ్రీ లలితా త్రిపుర సుందరి మహిళా కోలాట బృందం(కూచిపూడి-పెదపూడి) నిర్వహించిన కోలాట భజన ఆహూతులను ఆనంద పరవశలను చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రవాస భారతీయులు సిహెచ్ భాస్కర్, స్టీల్ ప్లాంట్ ఆఫీసర్ సిహెచ్ చంద్రశేఖర్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య కళా పీఠం విశ్రాంత ప్రధాన ఆచార్యులు, కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి, నాట్యాచార్యులు వేదాంతం పార్థసారథి, వేదాంతం పాండురంగ శర్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కోలాట భజనల మహిళా బృందంతో రాధేశ్యాం మాస్టారు తన వయసును సైతం లెక్కచేయకుండా ఆడి పాడి ఆశ్చర్య పరిచారు. అనంతరం మహిళా బృందాన్ని ఘనంగా సత్కరించారు.

పచ్చదనం పరిశుభ్రత కాపాడండి

విశాలాంధ్ర కంకిపాడు : గ్రామాల్లో పచ్చదనం పరిశుద్ధతలు కాపాడటం కోసం తీసుకోవాల్సిన చర్యలపై మండల పరిషత్ కార్యాలయం సమా వేశ మందిరంలో మంగళవారం సర్పంచులు ఉప సర్పంచ్లు పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ట్రైనింగ్ ప్రోగ్రాంలో ఎండిఓ అనూష మాట్లాడుతూ ప్రభుత్వం పచ్చదనం పరిశుభ్రత పై ప్రత్యేక చర్యలు చేపట్టిందని చెత్త నుంచి సంపద సృష్టించడంతోపాటు పర్యావరణ పరిరక్షణ పై అధికారులకు ప్రజాప్రతినిధు లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంలో అన్ని గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్ కార్యదర్శులు కార్యాలయ పర్యవేక్షకులు బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

విశాలాంధ్ర-గన్నవరం : 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో మంగళవారం విద్యార్థులకు శతక పద్య పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అధితిగా కాకాని షాయాజీ రావు పాల్గొన్నారు ఈ సభకు గ్రంథాలయ కమిటీ అధ్యక్షులు నర్రా సీతారామారావు అధ్యక్షత వహించారు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ వైస్ ప్రెసిడెంట్ గన్నే వెంకట్రావు, ద్వాజిగూడెం హైస్కూల్ హెచ్ ఎం కె ప్రేమావతి, పడమట శోభా రాణి, గ్రంథాలయడదికారి కె నాగరాజు పాల్గొన్నారు. సాయంత్రం 2 గంటలకు విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయవాడ బ్రైట్ మైండ్ అకాడమి డైరెక్ట్ స్వాతి పూర్ణమ, రిటైర్డ్ డ్రాయింగ్ మాస్టారు సర్ దావినేని సాంబశివరావు, జెడ్పీ బాయ్స్ హైస్కూల్ స్కూల్ అసిస్టెంట్ మరియు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు జి వి రవిబాబు వివిధ పాఠశాలలు విద్యార్థులు పాల్గొన్నారు.

సొసైటీ సభ్యుల సమావేశం



విశాలాంధ్ర, మచిలీపట్నం : మండల పరిధి లోని కానూరుళక్ష శ్రీ వెంకటేశ్వర సొసైటీ సభ్యులు మంగళవారం సొసైటీ అధ్యక్షులు గోపు ప్రతాప్ నరేష్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొని, మాట్లాడుతూ సభ్యులకు క్రాప్ లోన్లు సకాలంలో 469 కట్టుకున్నందున 5 లక్షల 42 వేల 335 రూపాయలు సెంట్రల్ గవర్నమెంట్ నుండి త్రీ పర్సెంట్ వడ్డీ రాయితీ సొసైటీ కి వచ్చిందన్నారు. సకాలంలో రైతులు వడ్డీ కట్టడం వల్ల రైతులకు వడ్డీ రాయితీ తిరిగి వచ్చిందని, అలాగే ప్రతి ఒక్క రైతు బాధ్యతగా బ్యాంకులో తీసుకుని లోన్లను సక్రమంగా కట్టడం వల్ల అనేక విధాలుగా లాభం వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దివి మహేష్, చెక్కా నాగరాజు, సొసైటీ సెక్రటరీ శ్రీనివాసరావు, బోట్ల రాంబాబు, పోకల రామారావు, ఈవన సత్యనారాయణ, చిటికెనేటి అయ్యప్ప, మాగంటి నాగ శివ, సిద్ది రెడ్డి పాండు, గంట ముత్యాలరావు, బొలిశెట్టి నాని, గోపు నగేష్, మద్దాల రమణ, జొన్నల జోజి, సంఘ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ సెంటర్ సర్వర్ల నత్తనడకతో ఇబ్బందులు

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ మండలంలోని పాఠశాల విద్యార్థుల కోసం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్ర సెంటర్లు రెండో రోజైన మంగళవారం సర్వర్లు స్లో(నత్త నడక)అవటంతోఅటుసిబ్బంది ఇటు విద్యార్థులు ఇబ్బందులు పాలయ్యారు. మండలంలోని పెదపూడి హై స్కూల్లో ఏర్పాటు చేసిన కేంద్రం కు ఆ పాఠశాల తోపాటు గ్రామస్తులు దూరప్రాంతమైనచినముత్తేవి పాఠశాల నుంచి కూడా విద్యార్థులు తరలివచ్చారు. అయితే ఈ సమయంలో సర్వరునిదానించటంతో అధిక సమయం నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ కరుణాకర రెడ్డి సహకారంతో డి ఎ ప్రసన్న, మహిళా పోలీస్ ఏనుగు చూడామణి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు . భట్లపెనుమర్రు హైస్కూల్లో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రంలో నత్తనడక సర్వర్ మూలంగా 10 మందికి ఆధార్ సేవలు అందించినట్లు డి ఎ బి తేజ భాస్కర్ తెలిపారు. కోసూరు హై స్కూల్లో ఏర్పాటు చేసిన కేంద్రంలో ఏడుగురికి ఆధార్ కార్డు సేవలు అందించినట్లు డి ఏ నితిన్ తెలిపారు.

ప్రభుత్వ వైఫల్యాలు ఇప్పటికైనా ఒప్పుకోవాలి: భారవి

విశాలాంధ్ర -గుంటూరు వైద్యం : శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణం విషయంలో జేఏసీని రాజకీయాల్లోకి లాగొద్దని, నగర ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నదే తమ లక్ష్యమని బెటర్ శంకర్ విలాస్ ఫ్లైఓవర్ సాధన జేఏసీ కన్వీనర్ ఎల్.ఎస్. భారవి అన్నారు. మంగళవారం అరండల్‌పేటలోని ఓ హోటల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రేట్ పేయర్స్ నాయకులు ఎం.రాధాకృష్ణ, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ వి.సదాశివరావు, అరండల్‌పేట, బ్రాడీపేట మర్చంట్స్ అసోసియేషన్ నాయకులు బి.శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. భారవి మాట్లాడుతూ హైకోర్టు కమిషన్ బ్రిడ్జిని సందర్శించిన సందర్భంగా నగర మేయర్ జేఏసి నాయకుల్ని ఉద్దేశించి దుష్ట శక్తులు అని మాట్లాడటం సభ్యత కాదన్నారు. వివిధ వర్గాలకు చెందిన 22 సంఘాలు గత ఆరు నెలలుగా బ్రిడ్జికి అనేక సవరణలు చేస్తూ.. వాటి సాధనకు కృషి చేస్తుందన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి ముందస్తు నిబంధనలు ఏవీ ప్రభుత్వం చేపట్టలేదన్నారు. స్పష్టమైన ప్రణాళిక లేదన్నారు. నిర్మాణ సమయంలో సర్వీసు రోడ్డు ఇస్తామని జీఎంసి, ఇవ్వలేమని ఆర్అండ్‌బి వేర్వేరుగా ధోరణులు కలిగి ఉందన్నారు. ముఖ్యంగా విస్తరణలో నష్టపోతున్న వ్యాపారులకు చట్ట ప్రకారం పరిహారం ఇవ్వకుండానే పాత బ్రిడ్జిని కూల్చివేసి హడావుడిగా నిర్మాణ పనులు ప్రారంభించారన్నారు. వాటి అన్నింటిపై కోర్టుల్లో కేసులు నడుస్తున్నాయన్నారు. 46 మంది వ్యాపారులు పరిహారం కోరుతూ వేసిన పిటిషన్‌పై వారికి అనుకూలంగా కోర్టు డిక్రి ఇచ్చిందన్నారు. కోర్టు ఆదేశాలు కూడా అమలు చేయట్లేదన్నారు. టిడిఆర్ బాండ్లు ఇస్తామని, కోర్టుల్లో కేసులు వాపసు తీసుకోవాలని అధికారులు వ్యాపారులను బెదిరించటం సరికాదన్నారు. గుంటూరు శివారు ప్రాంతాల్లో ఇటీవల మంజూరైన వివిధ బ్రిడ్జిలకు రూ.130 కోట్ల వరకూ మంజూరు చేసి, కీలకమైన శంకర్ విలాస్ బ్రిడ్జికి రూ.98 కోట్లతో సరిపెట్టటం సరికాదన్నారు. ప్రభుత్వ ప్రణాళిక లేమి ఫలితంగానే నేడు కోర్టుల్లో అనేక కేసులు నడుస్తున్నాయని, వారి వైఫల్యాలన్నీ జెఏసి నాయకులపై నెట్టాలని ప్రయత్నిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని, పరిహారం ఇచ్చి, రోడ్డు విస్తరించి తర్వాత బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలన్నారు.

మక్కా యాత్రికుల మృతి బాధాకరం: సుభాని

విశాలాంధ్ర-దుగ్గిరాల: సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదం దిగ్భ్రాంతికి గురిచేసిందని వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రం దుగ్గిరాల ముర్తుజానగర్‌లో మంగళవారం బస్ ప్రమాదంలో మరణించినవారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్రా యాత్రలో భాగంగా మక్కా నుంచి మదీనా వెళ్తున్న సమయంలో డీజిల్ ట్యాంకర్‌ను బస్సు ఢీకొన్న ఘటనలో యాత్రికులు మరణించడం అత్యంత బాధాకరమని అన్నారు. అందులో ప్రయాణిస్తున్న 40 మందికి పైగా ప్రాణాలు కోల్పోవటం తీవ్ర విచారకరమని పేర్కొన్నారు. తెలుగురాష్ట్రాల ముస్లిం సోదరులు ఇంత పెద్ద సంఖ్యలో మరణించటం కలిచివేసిందని తెలిపారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నట్లు తెలిపారు. మృతిచెందిన కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి సంబంధిత బాధితులకు అండగా చర్యలు చేపట్టాలని, గాయపడినవారికి మెరుగైన చికిత్స అందజేయాలని వారికి కావాల్సిన సహాయాన్ని అందించి ఆర్థికంగా ఆదు కోవాలని కోరారు.

ఫిజియోథెరపీకి ఉజ్వల భవిష్యత్తు: ఎంపీ

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : వైద్య రంగంలో ఫిజియోథెరపీకి అత్యుత్తమ భవిష్యత్తు, గ్లోబల్ అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు. హరిక కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ మొదటి గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ స్థానిక రాజాగారి తోట శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపం ఆవరణలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా ఫిజియోథెరపీ అధునాతన శాస్త్ర సాంకేతిక, అభివృద్ధి సాధించిం దన్నారు. వివిధ రంగాలకు చెందిన వృత్తి వ్యాపార పారిశ్రామిక రంగాలకు చెందిన ఉన్నత వర్గాల వారికి, క్రీడాకారులు, సినిమా సెలబ్రిటీల ఫిజికల్ ఫిట్నెస్ కాపాడుకోవడంలో ఫిజియోథెరపిస్టుల పాత్ర ఎంతైనా ఉన్నదన్నారు. టిడిపి పార్టీ సారధ్యంలోని కూటమి ప్రభుత్వం ఫిజియోథెరపిస్టుల సమస్యల పట్ల సానుకూల దృక్పథం ఉందని, సమస్యలు ఏవైనా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. హరిక ఫిజియోథెరపీ విద్యాసంస్థల చైర్మన్ షేక్ మహినా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఒకేషనల్ విద్యతో పాటు, పారామెడికల్, ఫిజియోథెరపీలో డిప్లమా, డిగ్రీ కోర్సులు ఉన్నత ప్రమాణాలతో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ ఏడాది డిగ్రీ విద్యార్థులు 30 మంది హాజరు కాగా 16 మంది డిస్టింక్షన్స్, పదిమంది ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణులై కళాశాల గౌరవ ప్రతిష్టలు ఇనుమడింప చేశారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ సుభాని, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. హరికృష్ణ, పారా మెడికల్ ప్రిన్సిపాల్ పుష్పలీల, ఒకేషనల్ ప్రిన్సిపాల్ శామ్యూల్ సతీష్, డాక్టర్ మృదుల, కాజా మొహిద్దీన్, డాక్టర్ ఏడుకొండలు డాక్టర్ ఖాజా డాక్టర్ రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నేడు రెండో విడత అన్నదాత సుఖీభవ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: అన్నదాత సుఖీభవ పి.ఎం. కిసాన్ రెండవ విడత రైతుల ఖాతాల్లో ప్రభుత్వం బుధవారం నిధులు జమ చేయడం జరుగుతుందని వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.పద్మావతి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో 1,06,329 మంది రైతుల ఖాతాల్లో రూ.70 కోట్లు జమ కానుందని చెప్పారు. ఇందులో అన్నదాత సుఖీభవ కింద రూ.53.16 కోట్లు, పి.ఎం. కిసాన్ కింద రూ.16.84 కోట్లు జమ అవుతుందని వివరించారు. జిల్లా స్థాయి కార్యక్రమం లామ్ లో ఫామ్ ఆడిటోరియంలో బుధవారం మధ్యాహ్నం ఒంటి గంట నుండి 4 గంటల వరకు జరుగుతుందని అన్నారు. జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొంటారని తెలిపారు.

వరి 17 శాతం తేమ ఉండాలి

విశాలాంధ్ర-పొన్నూరు : దొప్పలపూడి, మన్నవ గ్రామాలలో మంగళవారం పొన్నూరు వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పొన్నూరు మండల వ్యవసాయ అధికారి రాజవరపు వెంకటేశ్వరరావు పాల్గొని రైతులకు ప్రస్తుతం వరి పైరు కోత దశలో ఉన్న రైతులు హార్వెస్టర్ ద్వారా కోయించి ధాన్యం ఎండబెట్టి 17 శాతంతో (తేమ వచ్చేవరకు) రైతు సేవ కేంద్రం ద్వారా అమ్ముకోవచ్చని తెలియజేశారు. రైతులు తొందరపడి దళారులకు తక్కువ రేట్లకు అమ్మరాదని సూచించారు. రైతులు రైతు సేవ కేంద్రాన్ని సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలని ఏవో తెలిపినారు. ఆత్మ పథకం కింద రబీ పంటలలో సస్యరక్షణ చర్యలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకము రెండవ విడత సొమ్ము ప్రభుత్వం రైతులకు ఖాతాకు విడుదల చేయు సందర్భంలో రేపు మండల పరిషత్ కార్యాలయంలో జరుగు నియోజకవర్గ స్థాయి కార్యక్రమంలో హాజరు కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి గ్రేడ్ 1 ఐ.శ్రీకాంత్, వ్యవసాయ సహాయకులు పూజ, కె.పవన్, ఎంపీఈఓ సురేష్ బాబు, రైతులు హాజరైనారు.

ఉచిత కంటి పరీక్షా శిబిరం

విశాలాంధ్ర-మంగళగిరి : ఆత్మకూరులో వీజే డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక శిబిరం నాలుగో రోజున మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఉచిత కంటి పరీక్షా శిబిరం ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించారు. కార్యక్రమానికి కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ ప్రెగడ రాజశేఖర్, ప్రిన్సిపాల్ నాదెళ్ల శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు శిఖా శంకర్, గోచిపాత సురేష్ బాబు, ఆప్తమాలజిస్ట్ గోలి పుష్పాకర్ నేతృత్వంలోని వైద్యబృందం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, సమస్యలను ముందుగానే గుర్తించి సరైన చికిత్సకు మార్గనిర్దేశం చేయడం శిబిరం ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-తాడేపల్లి : అనారోగ్యంతో బాధపడుతున్న చిర్రావూరుకు చెందిన కూరపాటి ప్రసాద్‌కు తాడేపల్లి మండల మాజీ అధ్యక్షుడు కొమ్మారెడ్డి కిరణ్ వైద్య ఖర్చుల నిమిత్తం మంగళవారం రూ.25 వేల ఆర్థికసాయం అందించారు. గ్రామ టీడీపీ అధ్యక్షులు కాసరగడ్డ శ్రీను ద్వారా విషయం తెలుసుకుని సాయం చేశారు. అలాగే గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు మక్కపాటి ఏసుప్రసాద్ మరో రూ.10 వేల సాయాన్ని ప్రసాద్‌కు అందజేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-దుగ్గిరాల: మండల పరిధిలోని రేవేంద్రపాడు గ్రామంలో ముఖ్య మంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కును టీడీపీ నాయకులు స్వయంగా బాధితుల ఇంటికి వెళ్లి అందజేశారు. గ్రామానికి చెందిన ఇజ్జిగాని నాగేశ్వరరావుకు రూ.52,724, నల్లబోతుల రాజుకు రూ.21,588 విలువైన చెక్కులను అందజేశారు. మండల పార్టీ అధ్యక్షులు కేసంనేని శ్రీఅనిత,గ్రామ పార్టీ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు కురగంటి నాగమల్లేశ్వరరావు, ఎంపీటీసీ కొప్పుల మధుబాబు, ఇజ్జిగాని శంకర్, కేసంనేని వాసుబాబు, ఉండవల్లి సాంబశివరావు తదితరులు ఈ చెక్కులను అందజేసినారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

విశాలాంధ్ర-తుళ్లూరు : పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ ప్రాధాన్యతనివ్వాలని స్థానిక శాఖా గ్రంథాలయాధికారి పి.భాగ్యలత అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం విద్యార్థులకు పర్యావరణంపై వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందచేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ శాఖ కార్యదర్శి వి.సుబ్బరత్నమ్మ గ్రంథాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రంథాలయ వారోత్సవాల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు డి.శుభాకర్ మాట్లాడుతూ గ్రంథాలయం అభివృద్ధికి చర్యలు తీసుకోవడంతో పాటు మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, ఇందుకు అభివృద్ధి కమిటీ సహకారం అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

తక్కెళ్లపాడులో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర-పెదకాకాని : మండల పరిధిలోని తక్కెళ్లపాడులో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. గుడిపూడి వెంకటేశ్వర్లు జేడీఏ, ఆత్మ, ఎన్.మోహన్ రావు ఏడీఏ, గుంటూరు, కె.రమణ కుమారు మండల వ్యవసాయ అధికారి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జేడీఏ ఆత్మ మాట్లాడుతూ డ్రోన్ ప్రయోజనాలను గురించి తెలియజేశారు. నానో యూరియా ప్రయోజనాలు, అది ఎలా మొక్కకు అందుతుంది దాని వలన కలిగే ప్రయోజనాలు గురించి వివరించారు. డ్రోన్ ఎలా వాడాలో ప్రయోగాత్మకంగా రైతైన నూతవరపు రాజేష్, మినుము పంటపై నానో యూరియాను స్ప్రే చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విశ్వవిద్యాలయం నుంచి వచ్చిన విద్యార్థినిలు గ్రామ ఉద్యాన కృషి అవగాహన అనుభవ కార్యక్రమము నిమిత్తము పెదకాకాని మండలంలో వెనిగండ్ల, కొప్పురావూరు గ్రామాలకు వచ్చి ఉన్నారు. వారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని డ్రోన్ ప్రయోజనాలను, నానో యూరియా ఉపయోగాలను వాటి వలన కలిగే ప్రయోజనాలను గురించి వారికి అవగాహన కల్పించారు. విస్తీర్ణ అధికారి, గ్రామ వ్యవసాయ సహాయకులు, మాచవరపు మల్లికార్జునరావు, రైతులు పాల్గొన్నారు.

మనసుకు ఆహారం గ్రంథాలయాలు



విశాలాంధ్ర-తెనాలి : గ్రంథాలయాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ పుస్తక పఠనాన్ని ప్రోత్సహించేలా గ్రంథాలయ వారోత్సవాల్లో 5వ రోజు మంగళవారం తెనాలి మున్సిపల్ కమిషనర్ జాగారాపు రామ అప్పలనాయుడు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. మార్కులు, ర్యాంకులు అంటూ అటు తల్లిదండ్రులు, ఇటు పాఠశాల యాజమాన్యాలు ఒత్తిడికి గురిచేస్తున్నారని, ఈ రోజుల్లో విద్యార్థులు ప్రతి విషయాన్ని అర్థం చేసుకుని చదివితే అది ఎప్పటికి గుర్తుండిపోతుందన్నారు. చిన్నచిన్న కథలతోపాటుగా నీతి పుస్తకాలు, కామిక్స్ పుస్తకాలు చదవాలన్నారు. గ్రంథాలయం సందర్శించి మహనీయుల జీవిత చరిత్రలు చదివడం వల్ల ఆలోచన ధోరణి పెరుగుతుందని, ఎక్కువగా పుస్తకాలు చదివే అలవాటు ప్రతి విద్యార్థి కలిగి ఉండాలన్నారు. మొబైల్ ఫోన్ల వాడకం తగ్గించి పుస్తక పఠనం వైపు పిల్లల ఆకర్షించేలా గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మున్సిపల్ శాఖవారు విధించే పన్నులలో గ్రంథాలయ సేవలు, అభివృద్ధి కోసం టాక్స్ ఉంటుందని ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో స్వరలయ వేదిక వ్యవస్థాపకులు సాయి లక్కరాజు, ఆరోగ్యవిస్తరణాధి కారి అందె బాలచంద్రమౌళి, గ్రంథాలయ అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

హెచ్ఎం రూం ప్రారంభం

విశాలాంధ్ర - దాచేపల్లి : మాదినపాడు రోడ్డులోని ఎస్సీ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలకు మహర్దశ పట్టింది. వారధి ఫౌండేషన్ సహకారంతో సమస్యల పరిష్కారంలో భాగంగా చకా చకా అభివృద్ధి పనులను పూర్తి చేశారు. దుబాయ్‌లో ఉంటున్న వారధి ఫౌండేషన్ సభ్యుడు సుంకు సత్య సాయి ప్రకాష్, శ్రీలత దంపతులు 1.85 లక్షలు ఇవ్వగా, మరో రూ 15 వేలు కృష్ణ సాయి ఇచ్చారు. వెరసి రూ 2 లక్షలతో ప్రధానోపాధ్యాయునికి ఓ గది నిర్మించారు. అందులో అవసరమైన బీరువా, టేబుల్, కుర్చీలతో పాటు తగిన ఫర్నీచరును కూడా ఏర్పాటు చేశారు. అదేవిధంగా పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఎర్రమట్టిని తోలించి పొక్లెయిన్‌తో చదును చేయించారు. విద్యార్థులకు భోజన వసతి కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు కాకుమాను మోజెస్ పాఠశాలలో ఉన్న నలుగురు మహిళా ఉపాధ్యాయులకు చీరెలు బహూక రించారు. వీటికి కారణమైన ఆనంద్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకుడు వట్టిపు నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు స్వర్ణ కుమారి, నాగజ్యోతి, యామిని, సుహాసిని, అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సకల జన సహపంక్తి భోజనం

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక సురేష్ మహల్ రోడ్డులోని మూర్తి భావి వద్ద గల శ్రీ శ్రీ శ్రీ కాశి విశ్వేశ్వర ఆలయంలో గత నెల రోజులుగా కార్తీక మాసం సందర్భంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ మంగళవారం 10 వేల మందికి సకలజన సహపంక్తి భోజనం కార్యక్రమం సిహెచ్ఎల్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ న్యాయవాదులు సైదారావు, రామ్ కోటేశ్వరరావు, న్యాయవాదులు, ప్రముఖ వ్యాపారవేత్తలు, కళాకారులు, మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కోలాహలంగా సాంస్కృతిక కార్యక్రమాలు

విశాలాంధ్ర-నరసరావుపేట: నెలవారీ కార్యక్రమాల్లో భాగంగా భువనచంద్ర టౌన్ హాల్‌లో జరిగిన జానపద పౌరాణిక కార్యక్రమాల్లో భాగంగా మయసభ.. రాయబారం.. చింతామణి.. హరిచంద్ర!.. నాటకాలు ఆసక్తికరంగా నిర్వహించారు. సీనియర్ కళాకారులు జొన్న బట్ల లక్ష్మీనారాయణకి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, నల్లపాటి రాము, టౌన్ హాల్ అధ్యక్షులు జవ్వాజివెంకట్రావు. డాక్టర్ ముండ్లమూరు రాధాకృష్ణమూర్తి పొనాటి శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

సకలజనుల కార్తీక వన సమారాధన

విశాలాంధ్ర-వినుకొండ: అతి పురాతనమైన కొండ మెట్ల వద్ద వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవ స్థానం జాజుల మాల్యాద్రి ఆధ్వర్యంలో మంగళవారం సకలజనుల కార్తీక వన సమారాధన 11వ వార్షికోత్సవ శుభ సందర్భంగా ఘనంగా స్వామివారికి స్పటిక రామలింగేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణం విశ్వమాత గోసంరక్షణ ఆశ్రమం నందు తెల్లవారుజామున 4 గంటల 15 నిమిషములకు పంచామృత మహన్యాస పూర్వక రుద్రాభిషేకం ఆలయ మహిళా సేవకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణ పుర ప్రముఖులు ఎక్స్ ఏజిపి సీనియర్ న్యాయవాది పొట్టూరు సైదారావు, నల్లబోతు రామకోటేశ్వరరావు అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు అనంతరం అన్నసంతర్పణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాజుల మాల్యాద్రి, బద్దిక నరసింహారావు, హనుమంత సూరి, కాకుమాను రామారావు, పిచ్చయ్య, తారక్ రాము, వెంకటేశ్వర్లు, మహిళా సేవకులు ఏటుకూరి కృష్ణవేణి, పిడతల రమ, నాగలక్ష్మి, పత్తి భ్రమరాంబ, బుర్ర సుజాత, సరోజనమ్మ, తదితర మహిళా భక్త బృందం పాల్గొన్నారు.

విద్యార్థులకు డ్రాయింగ్,ఆటల పోటీలు

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో రొంపిచర్ల, సంతగుడిపాడు శాఖా గ్రంథాలయాల్లో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు,ఆటల పోటీలు స్థానిక శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహించారు. సంతగుడిపాడు శాఖా గ్రంథాలయ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీలకు మ్యూజికల్ ఛైర్స్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు ఈ నెల 20న జరిగే గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకల్లో బహుమతులు అందజేయడం జరుగుతుందని ఆయా శాఖల గ్రంథాలయాధికార్లు కేసరి రమణారెడ్డి, ఎం.నాగుల్ మీరావలి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు కోరారు. వినుకొండ మునిసిపల్ కౌన్సిల్ హాలులో జరిగిన సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జీవీ మాట్లాడుతూ సీఎం చంద్ర బాబు నాయుడు పేదల అభ్యున్నతే లక్ష్యంగా ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారు లందరికీ అందించి కూటమి ప్రజా పాలనను ప్రతి ఇంటికి తీసుకువెళ్లాలని సూచించారు. తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం వచ్చే పండ్ల తోటల సాగుపై రైతులకు అవగాహన కల్పించి, ఆధునిక వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని తెలిపారు. ప్రతి ఇంటికి సోలార్ పానెల్ పెట్టించే విధంగా చర్యలు తీసుకోవాలని, "సూర్య ఘర్" పథకం ఉపయోగాలను ప్రజలకు తెలియపరచాలన్నారు. గత ఎమ్మెల్యే ఎలా దుర్భాషలాడారో అందరూ చూశారని, కానీ తమ సంస్కారం అది కాదని, ఉద్యోగులను గౌరవిస్తామని, ప్రేమిస్తామని, సహకారం అందిస్తామని, కష్టాల్లో ఉంటే ఆదుకుంటామని పేర్కొన్నారు. తనతో పాటు కూటమి నాయకుల సహాయ సహకారం కూడా అధికారులకు ఉంటుందని, వారి సమస్యల పరిష్కారానికి తోడు ఉంటామని హామీ ఇచ్చారు. అదే సమయంలో వినతుల విషయంలో జవాబుదారీతనంలో వ్యవహరించాల్సి న అవసరం ఉందన్నారు. అవినీతికి పాల్పడడం, ప్రజలను ఇబ్బంది పెట్టడం జరిగితే అటువంటి ఉద్యోగులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ప్రజా ప్రతినిధులు, వినుకొండ మండల వివిధ శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాల్లో అన్నదానం గొప్పది

విశాలాంధ్ర-పెదకూరపాడు: అన్ని దానాలలో అన్నదానం గొప్పదని, అన్నం పరబ్రహ్మ స్వరూపమని సామాజిక కార్యకర్త, మాజీ ఎంపీటీసీ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి అన్నారు. పెదకూరపాడులోని కట్టా తిరుపతయ్య గృహంలో జరిగిన కార్యక్రమంలో మిగిలిన ఆహారం గురించి జన చైతన్య సమితి కార్యదర్శి తుల్లూరి సాంబశివరావుకు పెదకూరపాడుకు చెందిన కర్లం వెంకటేశ్వరరావు తెలిపారు. సాంబశివరావు ఫంక్షన్ వద్దకు వెళ్లి మిగిలిన ఆహారాన్ని ఆటోలో తీసుకెళ్లి మండలంలోని 75 తాళ్లూరు శాంతి కాలనీలో మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాంబశివ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజంతా శ్రమించేది అన్నం కోసమేనని మిగిలిన ఆహారం పదార్థాలను వృధా చేయకుండా తమకు సమాచారం ఇస్తే తీసుకువెళ్లి పేదలకు పెడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు, షేక్ మహబూబ్ సుభాని, సయ్యద్ ఖాదర్ భాష తదితరులు ఉన్నారు.

సీహెచ్ఓల పని భారం తగ్గించాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు: ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో పని చేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్‌కి రాత్రి పూట ఎఫ్ఆర్ఎస్ హాజరు వేస్తే రూ. 5000 లు ఇన్సెంటివ్స్ ఇస్తాము, లేదా ఇవ్వము అన్న సర్క్యులర్ వలన 10032 మంది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ దిగ్భ్రాంతికి లోనయ్యారని ఏపీఎంఎల్‌హెచ్‌పి అసోసియేషన్ ప్రెసిడెంట్ నిరంజన్, సెక్రటరీ సందీప్ కుమార్ బిర్రు తెలిపారు. గత రెండేళ్లుగా తమ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని వాపోయారు. ఎన్నికల సమయంలో లోకేష్ కూడా 8 పీఎం, ఎఫ్ఆర్ఎస్ అనేది అనైతిక చర్యగా భావిస్తున్నాం అని, ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలగిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. గ్రామాలలో, మారుమూల ప్రాంతాలలో, అటవీ ప్రాంతాలలో ఎలాంటి సౌకర్యాలు లేని చోట ఆరోగ్య విస్తృతంగా ప్రజలకు సేవలు అందిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్‌కు న్యాయం చేయాలని కోరారు.

విద్యార్థులకు పోటీలు

విశాలాంధ్ర-అమరావతి: శాఖ గ్రంథాలయంలో 58వ గ్రంథాలయ వారోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు శాఖ గ్రంథాలయ ఇన్చార్జి ఎం వెంకయ్యమ్మ ఆధ్వర్యంలో స్టోరీ టెల్లింగ్ అండ్ మ్యూజికల్ చైర్స్ తదితర గేమ్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మూడో తరగతి నుండి ఏడో తరగతిలోపు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు ఆటలు పోటీలలో గెలుపొందిన వారికి ఈనెల 20వ తేదీన ముఖ్య అతిథులచేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయనున్నట్లు వెంకాయమ్మ తెలిపారు.

సామాన్య భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం హర్షనీయం

విశాలాంధ్ర-వినుకొండ: తిరుమల శ్రీవారి వైకుంఠ ఏకాదశి సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సామాన్య భక్తులకు వైకుంఠ ద్వార దర్శనాన్ని పది రోజులు పాటు కల్పిస్తూ టీటీడీ ప్రకటించడం హర్షనీయమని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ డిసెంబర్ 30వ తేదీ నుండి వచ్చే ఏడాది జనవరి 8వ తేదీ వరకు భక్తులకు ఈ ప్రత్యేక దర్శనవకాశం ఇస్తూ సాధారణ భక్తులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం సంతోషకరమన్నారు. పది రోజుల కాలంలో 182 గంటల దర్శన సమయం ఉండగా.. అందులో 104 గంటలు సాధారణ భక్తులకే ప్రత్యేకంగా కేటాయిస్తూ తీసుకున్న టిటిడి నిర్ణయం సామాన్య భక్తులకు ఎంతో మేలు జరుగుతుంది అన్నారు. వైకుంఠ దర్శనాల ప్రారంభమయ్యే మూడు రోజులు రూ. 300 దర్శనం, శ్రీవాణి దర్శనాలు రద్దుచేసి, జనవరి 2వ తేదీ నుండి 8వ తేదీ వరకు రోజుకు 15 వేలు రూ. 300 దర్శన టికెట్లు,1000 శ్రీవాణి దర్శన టికెట్లు రెగ్యులర్ పద్ధతిలో కేటాయించడం, మొదటి మూడు రోజులకు ఈ- డ్రిప్ ద్వారా టికెట్లు కేటాయించడం శుభపరిణామన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-దుర్గి: స్థానిక శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా మంగళవారం వ్యాసరచన, డ్రాయిం గ్ పోటీలు నిర్వహించారు. దుర్గి జడ్పీ హెచ్ఎస్, ఓబులేశు నిపల్లె, సేక్రడ్ హార్ట్ పబ్లిక్ స్కూల్, కెజిబివి స్కూల్, సాయి తేజ పబ్లిక్ స్కూల్ 120 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షుడు యేచూరి రమేష్ బాబు ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థుల పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో ఉపా ధ్యాయులు షేక్ అబ్బాస్, టి.లక్ష్మీనారాయణ, యనుమల కొండలు,లక్ష్మయ్య, పున్నారావు,సరిత పాల్గొన్నారు. బుధవారం మెహందా డిజైన్స్,క్విజ్ పోటీలు జరుగుతాయని గ్రంథాలయాధికారి పి.వేణుగోపి తెలియజేశారు.

ఇళ్లకు దరఖాస్తులు చేసుకోండి : ఏఈ

విశాలాంధ్ర-దుర్గి: స్థలం కలిగి అర్హులైన ప్రతి ఒక్కరూ పక్కా ఇళ్లకు అర్జీ దాఖలు చేసుకోవాలని హౌసింగ్ ఏఈ చింతపల్లి ఇన్సెర్ రాణి కోరారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ దుర్గి మండల పరిధిలోని అర్హత కలిగిన పిఎంఏవై గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లు లేని నిరుపేదలైన అన్ని కులాల వారు గ్రామ సచివాలయంలో ఇంటి కోసం అర్జీ దాఖలు చేసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. గృహాలు నిర్మించుకునే వారు నిర్మించుకునే చోటే జియోటాగింగ్ చేయించుకోవాలని ఆమె తెలిపారు. ఈనెల 30వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో గృహాల సర్వే జరుగుతుందని లబ్ధిదారులు సర్వే చేయించుకోవాలని కోరారు.

మైనార్టీలపై దాడులను అరికట్టాలి: సీపీఐ

విశాలాంధ్ర - దాచేపల్లి : దేశంలోని మైనార్టీ వర్గాలు, దళితులు, ఆదివాసీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. దాచేపల్లి మండలంలోని పార్టీ శ్రేణులు మంగళవారం రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి తహశీల్దారు గోగసాని శ్రీనివాసయాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం హుస్సేన్ మాట్లాడుతూ కేంద్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మతపరమైన దాడులు జరుగుతున్నట్లు ఆరోపించారు. తరచూ ఇటువంటి ఘటనలు జరగకుండా తగిన నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పార్టీ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, మండల శాఖ కార్యదర్శి కొమెర వెంకట్రావు, నేతలు బుర్రి కృష్ణారెడ్డి, తెలనాకుల సత్యనారాయణ, పత్తిపాటి నాగరాజు, ఆనంద్ కుమార్, మరియదాసు, రామయ్య, కొండలు, నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయి పర్యవేక్షణతో సర్వేలు వేగవంతం : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: జిల్లాలో ప్రభుత్వ పథకాల సర్వేలకు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి సచివాలయ ఉద్యోగులను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియోకాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో కలసి ఉపాధి హామీ పథకం, గృహనిర్మాణం, గ్రామ,వార్డు సచివాలయాల సేవలు, రెవెన్యూ అంశాలపై ప్రత్యేక అధికారులు, రెవెన్యూ డివిజన్, మున్సిపల్ కమిషనర్లు మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం వేతనదారులకు జాబ్ కార్డులు, ఐకేవైసీకి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం ద్వారా పరిపాలన అనుమతులు మంజూరు చేసిన పంచాయితీ భవనాలు, సీసీరోడ్ల నిర్మాణం, పశువుల దాణా పంట సాగు, ఉద్యాన పంటల సాగు వారం రోజుల్లో ఖచ్చితంగా గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డీఈఓ ఎస్ కే ఖాజా వలి, జిల్లా పరిషత్ సీఈఓ వి జ్యోతిబసు, సీపీఓ శేషశ్రీ, జిల్లా పంచాయితీ అధికారి సాయి కుమార్, డ్వామా పీడీ శంకర్, హౌసింగ్ పీడీ ప్రసాదు, పశు సంవర్ధక శాఖ జేడీపీ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి సేవలు ఆదర్శనీయం

విశాలాంధ్ర-ఈపూరు : పేద విద్యార్థుల అవసరాలను గుర్తించి వారిని ఆదుకుంటూ తోచిన విధంగా సాయం అందిస్తూ ఆదర్శ పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు వల్లెపు శ్రీను పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడని ఎంఈఓ డి.జ్యోతి అన్నారు. మంగళవారం ఈపూరు ఆదర్శ పాఠశాలలో 20 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులు, 8వ తరగతి విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ పరీక్షల మెటీరియల్స్‌ని ఉచితంగా అందజేశారు. ఇటీవల వినుకొండ మండలం విఠంరాజుపల్లిలోని మానసిక దివ్యాంగుల పాఠశాలలో విద్యార్థులు అవసరాలను గుర్తించి వారికి కావలసిన అన్ని రకాల వస్తువులతో పాటు పాఠశాలకు బియ్యం వితరణ చేసిన గొప్ప మనసున్న వ్యక్తిని కొనియాడారు. మెంథా తుఫాను సందర్భంగా సర్వం కోల్పోయిన రెండు కుటుంబాల వారికి నిత్యావసరాలు, నగదు, బియ్యం ఇచ్చి ఆదుకున్నారన్నారని గుర్తు చేశారు. శ్రీను మాస్టారు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్షలలో కూడా అందరూ ఉత్తీర్ణత సాధించి ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలను అందుకునేలా కష్టపడి చదవాలని సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 రామ తులసి, ప్రిన్సిపల్ పద్మజ, మోహన్ బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అఖిలభారత సహకార వారోత్సవాలు

విశాలాంధ్ర-మాచర్ల : 72వ అఖిలభారత సహకార వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి కార్యాలయంలో మంగళవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా సొసైటీ చైర్మన్ గుత్తికొండ సత్యనారాయణ రెడ్డి, డిసిఓ ఎం నాగరాజు, డివిల్ సిఓ టి. తిరుపతయ్య, ఎస్.డి.ఎల్.సి.ఓ షేక్ రహమతుల్లా, డైరెక్టర్లు బండారుపల్లి వెంకటేశ్వర్లు, వెండి నాగేశ్వరరావు, చీఫ్ మేనేజర్ కరుణాకర్ బాబు, సూపర్వైజర్ టిసిహెచ్ అంజిరెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ నరసింహారావు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను కేటాయించిందన్నారు. సహకార వ్యవస్థల ద్వారా యువత, మహిళలు, బలహీన వర్గాల సాధికారత బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. "ఆత్మ నిర్భర్ భారత్" నూరు శాతం అమలులో సహకార సంగాల పాత్ర కీలకంగా మారిందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు, రైతాంగానికి ఆర్థికంగా బలోపేతం చెందేందుకు సహకార సంఘాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. రుణాలు పొందిన రైతాంగం తిరిగి చెల్లించి సంఘాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈపీపీఎస్ ఎస్ ద్వారా 60 సంఘాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని బ్యాంకులతో పాటు సహకార సంఘాల బ్యాంకులు కూడా నూరు శాతం అప్డేట్ అయినట్లు తెలిపారు. అనంతరం జెండాను ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఆడిటర్లు కుశల్ రావు, రాధా రాణి, శివ నాగేశ్వరరావు, సెక్రటరీ ఆర్ బ్రహ్మేశ్వరరావు, ఆర్ వెంకట్, జి నరసింహారావు, ఎనగంటి కోటయ్య రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రధానోత్సవం

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక జడ్పీ హై స్కూల్ ఎన్.ఎస్.పి.కాలనీ లో పాఠశాల విద్యార్థులకు బాలల దినోత్సవం సందర్భంగా బహుమతులను నూజెండ్ల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంగినేని రాధాకృష్ణమూర్తి (బాబు) అందించారు. వారు మాట్లాడుతూ. బాలబాలికలు చదువుతోపాటు ప్రతి ఒక్కరూ ఆటల్లో పాల్గొని శారీరకంగా మరియు మానసికంగా బాగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సిహెచ్ వీరప్పయ్య, ఖమ్మంపాడు మాజీ సర్పంచ్ గంగినేని చంద్రశేఖర రావు, ములకలూరు మాజీ సర్పంచ్ వెంకట్రావు, నూజెండ్ల మండల మాజీ ఎం. పి. పి శ్రీనివాసరావు, నాగిరెడ్డి పల్లె రామయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

LOSS OF PASSPORT

I, **CHUNDURU C N VENKATA RAJASEKHAR** S/o. **Chunduru Bhaskara Rao**, R/o. Door No:74-13-705, 1/1 Workers Colony, Opp: Nallacheruvu 6th Lane, Indira Gandhi Nagar, Guntur, AP. I lost my **original Passport No.C7304017** (Issued on: 07-01-2025 & Expiry on 06-01-2035) while I was travelling from my house to Municipal Corporation Office, Guntur. If anybody finds it, please inform me throught **cont: 9666183323.**

పాస్‌పోర్టు పోయినది

పంగులూరి విష్ణువర్ధన్, S/o. రాంబాబు ఫ్లాట్ నెం.302 రాములురెసిడెన్సీ, 9వ లైన్ పండరీ పురం, చిలకలూరిపేట మండలం మరియు గ్రామం పల్నాడు జిల్లా, 522616, ఏపీ. నా యొక్క పాస్‌పోర్టు నెం.M1985190ను ది.10-11-2014న తీసుకొన్నాను. ఇది ది.10-11-2025న చిలకలూరిపేట, భాస్కర్ సినిమా హాల్ సెంటర్ నుండి జిరాక్స్ తీసుకొని వస్తుండగా మార్గ మధ్యలో పోయినది. ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైన దొరికిన యెడల పై అడ్రస్‌కు అందజేయగలరు.

సెల్: 9949554747.

ఏపీపై దృష్టి సారించేలా విశాఖ సీఐఐ సమ్మిట్: శ్రావణ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: విశాఖ సీఐఐ సమ్మిట్ ప్రపంచ వ్యాప్తంగా ఏపీ పై దృష్టి సారించే విధంగా చేసిందని టీడీపీ జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ వివిధ దేశాలు పర్యటించి ఎన్నో పరిశ్రమలు రాష్ట్రానికి తెచ్చారన్నారు. విశాఖ సీఐఐ సమ్మిట్ ద్వారా 13.86 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు జరిగాయి. ప్రపంచ దిగ్గజ కంపెనీలు రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పడానికి ముందుకు వచ్చాయి అన్నారు. చంద్రబాబు బ్రాండ్‌తో నాడు హైదరాబాద్ నేడు అమరావతికి పరిశ్రమల ఏర్పాటుకు దూసుకుపోతుందన్నారు. ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ యావత్ ప్రపంచం రాష్ట్రం వైపు చూస్తుందన్నారు. సూపర్ సిక్స్ పథకం ద్వారా ఎంతోమంది లబ్ది పొందుతున్నారు. గుంటూరు తూర్పు శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్ మాట్లాడుతూ విశాఖ సీఐఐ సమ్మిట్ ద్వారా రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు తెచ్చారు. దాని వలన యువతకు ఎంతో ఉపాధి కలుగుతుందన్నారు. శాసనసభ్యురాలు గళ్ళా మాధవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా పనిచేస్తుందన్నారు. హెల్దీ, హ్యాపీ స్టేట్ గా మార్చే దిశగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దాసరి రాజా మాష్టారు, కంచర్ల శివరామయ్య, గోళ్ళ ప్రభాకర్, కల్లూరి శ్రీనివాసరావు, బొబ్బిలి రామారావు, అన్నాబత్తుని పాల్గొ న్నారు.

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గురజాల

I.P. No. 62 / 2025

పిటీషన్ :

కామధేను శారీమందిర్ రిప్ బై యక్కల రాజేష్ బాబు ...పిటిషనర్

మరియు

1)కొత్త వెంకటేశ్వర్లు	17) గుండా సుబ్బారావు
2) యక్కల నీలిమ	18)విష్ణురాజా టెక్స్‌టైల్ ఏజెన్సీస్
3) యక్కల హరి	19) పండిటి విష్ణువర్ధన్
4) యక్కల రామ్‌మోహన్	20) శ్రీ కృష్ణతేజ హ్యాండ్లూమ్స్
5) ఏటూరి సురేష్	21) భూమా శారీస్ రిప్ బై ప్రొప్రైటర్ రవి
6) వంకాయల క్రిష్ణ	22) శ్రీ వెంకటేశ్వర టెక్స్‌టైల్స్ రిప్ బై విజయ్
7) అట్లూరి రాము	
8) ఏపూరి సత్యనారాయణ	23) పులిపాటి పకీర్ రెడ్డి
9) యక్కల సుబ్బారావు	24) బత్తుల గోపిరెడ్డి
10) ఏలూరి సాంబశివరావు	25) గంద అపర్ణ
11) వల్లబోట్ల సాంబశివరావు	26) యోహాని నాగలక్ష్మీ
12)వల్లబోట్ల ప్రసాద్	27) పోల వెంకట మణిదీప్ కుమార్
13) గుండా రామాంజి	
14) గోపవరపు కాసి	28)కొత్త ఆంజనేయస్వర రావు
15) నంక శ్రీనివాస్	29) గోపవరపు హనుమంతరావు
16) కట్టమూరి హేమంత్	

....రెస్పాండెంట్స్

పై నెంబరు పిటీషనును పిటిషనర్ దాఖలుచేసియున్నాడు. పై నెంబరు పిటీషన్‌కు సంబంధించి శ్రీ కోర్టువారు పై పబ్లికేషన్ ద్వారా నోటీసు జారీచేయమని ఆర్డరువేసి ఉన్నారు. కావున ది.28-11-2025న పై పిటీషన్‌కు సంబంధించి వాయిదా అయి వున్నది. ఆరోజు మీరు గాని, మీ తరపు వకీలు ద్వారా గానీ హాజరు అయి మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు, లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును. వాయిదా తేదీ : 28-11-2025

శ్రీ కోట శ్రీనివాస రావు గారు

అడ్వకేట్, గురజాల. సెల్: 9866469668

మక్కా యాత్రలో 45 మంది సజీవ దహనం బాధాకరం : యరపతినేని



విశాలాంధ్ర - పిడుగురాళ్ల : పవిత్ర మక్కాయాత్రలో జరిగిన ప్రమాదంలో 45 మంది హైదరాబాదీయులు సజీవ దహనమైన సంఘటన అత్యంత బాధాకరమని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస రావు అన్నారు. ప్రమాదంలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ అల్లాను ప్రార్థిస్తున్నట్లు ఆయన మంగళవారం ఓ సంతాప ప్రకటనలో కోరారు. ఒక డ్రైవర్ చేసిన తప్పిదంతో విశ్రాంత రైల్వే ఉద్యోగి నసీరుద్దీన్ కుటుంబానికి చెందిన 18 మంది చనిపోవడం . మాటలకందని విషాదంగా పేర్కొన్నారు. ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా మక్కా దర్శనం చేసుకుని, అల్లాహ్ ని ప్రార్థించి అందరూ బాగుండాలని కోరుకుంటారు. కానీ ఈ యాత్రలో ఇంత పెద్ద విషాద సంఘటన జరగడం దురదృష్టకరంగా పేర్కొన్న ఆయన మృతుల కుటుంబాలకు తీర్చని లోటుగా తెలిపారు. అక్కడ ప్రభుత్వాలు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని యరపతినేని కోరారు.

మహారాజశ్రీ వినుకొండ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

ఓ.ఎస్. 416/2024

పిటీషన్

కెనరా బ్యాంక్ వెల్లటూరు బ్రాంచ్ రిప్రజెంటెడ్ బై చీఫ్ మేనేజర్ - వాది

వర్సెస్

మూడావత్ శ్రీను నాయక్ టు: మూడావత్ శ్రీను నాయక్ తండ్రి. రామాంజి నాయక్, సీతారాంపురం తండా గ్రామం, బొల్లాపల్లి మండలం, పల్నాడు జిల్లా. - ప్రతివాది

పై నెంబరు దావాలోని వాది కెనరా బ్యాంక్ వెల్లటూరు బ్రాంచ్ నందు ప్రతివాది లోను తీసుకొని బాకీ కట్టకుండా కాలయాపన చేయుచున్నందున సదరు బాకీ వసూలు నిమిత్తం వినుకొండ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టునందు దావాను దాఖలు చేసుకొనినారు. సదరు విషయాన్ని నీకు తెలియ జేయుటకు అనేకసార్లు నోటీసులు పంపినను నీవు కావాలని బుద్ధి పూర్వకంగా తీసుకోకుండా ఉంటున్నందున సదరు విషయాన్ని నీకు తెలియ జేయుటకు శ్రీ కోర్టు వారి ఆర్డర్ మేరకు ఈ పేపరు నందు ప్రకటించటమైనది. నీకు సదరు దావా విషయమై ఏమైనా అక్షేపణలు ఉన్న యెడల వాయిదా రోజున అనగా ది.24-11-2025న నీవు స్వయంగా కానీ లేదా వకీలు ద్వారాగానీ పై తెలిపిన కోర్టు నందు **ఉదయం 10.30గంటలకు** హాజరై నీయొక్క అక్షేపణలు తెలియజేసుకొనవలసినది. లేనియెడల నీయొక్క పరోక్షమందు సదరు దావాను విచారించి శ్రీ కోర్టువారు తీర్మానించుట జరుగునని ఈ పేపరు ప్రకటన నోటీసు ద్వారా సదరు దావా విషయాన్ని నీకు తెలియ జేయుటమైనది.

వాయిదా : 24-11-2025

మీసాల శ్రీనివాసరావు, అడ్వకేట్,

రైల్వేస్టేషన్ రోడ్, వినుకొండ

ఫోన్: 9491121163

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

రిటైల్ అస్సెట్ సెంట్రల్ ప్రోసెస్సింగ్ సెంటర్ (64127), సిఎ-5, సియస్‌సి ఏరియా, ఆటో నగర్, మంగళగిరి-522503, ఆంధ్రప్రదేశ్

స్వాధీనత ప్రకటన

APPENDIX IV (రూలు-8(1) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారం భారతీయ స్టేట్ బ్యాంక్, జెట్ ఉండవల్లి బ్రాంచి, ఆర్ఎసిపిసి మంగళగిరి, గుంటూరు జిల్లా యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(12) 3వ నిబంధన క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన మొత్తము బకాయి **ది.01-09-2025వ తేదీ నాటికి మొత్తము బకాయి రూ.18,20,748/- (అక్షరాల పద్దెనిమిదిలక్షల ఇరవైవేల ఏడువందల నలభైఎనిమిది రూపాయలు మాత్రమే)** (ఏవైనా చెల్లింపులు ఉంటే తగ్గించగా) మరియు ది:01-09-2025 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలతో సహా చెల్లించవలసినదిగా ఋణగ్రహీత: **శ్రీమతి తియ్యగూర బేబి**, భర్త: శివ రామకృష్ణా రెడ్డి, డి.నెం.8-58, నంబూరు గ్రామం, పెదకాకాని మండలం, గుంటూరు జిల్లా-522508, **శ్రీ తియ్యగూర శివ కోటి రెడ్డి**, తండ్రి: శివ రామకృష్ణా రెడ్డి, డి.నెం.8-58/1, నంబూరు గ్రామం, పెదకాకాని మండలం, గుంటూరు జిల్లా-522508 **(లోన్ అకౌంట్ నెం: 39685991117)** వీరిని కోరుతూ **ది:03-09-2025న** డిమాండ్ నోటీసు జారీచేయటమైనది.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీత విఫలమైనందున సదరు రూల్ "8"తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన స్థిరాస్తిని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం ఈ దిగువ సంతకందారు **ది:13-11-2025** న స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతకు/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపటమైనది.

ఈ స్థిరాస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన పక్షంలో అవి భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క ఛార్జీకి మొత్తం బకాయి భారతీయ స్టేట్ బ్యాంక్, జెట్ ఉండవల్లి బ్రాంచి, ఆర్ఎసిపిసి మంగళగిరి, గుంటూరు జిల్లా, లోన్స్ **ది.01-09-2025వ తేదీ నాటికి మొత్తము బకాయి రూ.18,20,748/- (అక్షరాల పద్దెనిమిదిలక్షల ఇరవైవేల ఏడువందల నలభైఎనిమిది రూపాయలు మాత్రమే)** (ఏవైనా చెల్లింపులు ఉంటే తగ్గించగా) మరియు ది:01-09-2025 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలతో సహా మొదలగువాటికి లోబడి ఉంటాయని ఋణగ్రహీతకు / తనఖాదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియపరచటమైనది.

ఋణగ్రహీత & హామీదారు సదరు చట్టంలో సబ్ సెక్షన్(8) ఆఫ్ సెక్షన్ 13 ప్రకారం తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టి సారించవలసి ఉన్నది.

స్థిరాస్తి వివరము

గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, నంబూరు గ్రామం మరియు గ్రామ పంచాయితీ, డోర్ నెం.8-58/1, నంబూరు గ్రామ డి.నెం.448 లోని 267 చ॥గజములు లేక 223.32 చ॥మీ॥ల స్థలములోని ఆర్‌సిసి రూఫ్ నివాస భవనము శ్రీమతి తియ్యగూర బేబి, భర్త: శివరామకృష్ణ రెడ్డి గారికి చెందిన రిజిస్టర్ డాక్యుమెంట్ నెం.2160/2009, తేది:27-08-2009 పెదకాకాని జెయస్ఆర్ఓ. హద్దులు: తూర్పు: పంచాయితీ బజారు, దక్షిణం: జొన్నల వీరారెడ్డి స్థలం మరియు ప్రహరీ గోడ, పడమర: భీమవరపు వేమారెడ్డి గారి స్థలం, ఉత్తరం: ఉయ్యూరు సాంబిరెడ్డి గారి స్థలం.

తేది : 13-11-2025 | అధీకృత అధికారి

ప్రదేశం: విజయవాడ | స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాంబశివరావు మృతికి ముప్పాళ్ల నివాళి

విశాలాంధ్ర-అమరావతి: మండల పరిధిలోని ధరణికోటలోని ఆర్‌వివిఎన్ కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు, శ్రీ విఘ్నేశ్వర దేవాలయ ట్రస్టు బోర్డు చైర్మన్, తెలుగుదేశం పార్టీ నాయకుడు దండ సాంబశివరావు హార్ట్ ఎటాక్ తో అకస్మాత్తుగా మృతి చెందారు. మృతదేహాన్ని సీపీఐ జాతీయ సమితి సభ్యులు, అగ్రిగోల్డ్ బాధితుల ఉద్యమ నేత ముప్పాళ్ళ నాగేశ్వరరావు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి సమస్యనైనా నవ్వుతూ పరిష్కరిస్తూ పదిమందితో మమేకమయ్యే మంచి లక్షణం కలిగిన వ్యక్తి దండా సాంబశివరావు అకాల మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు. మృతదేహాన్ని సందర్శించిన వారిలో కళాశాల కరస్పాండెంట్ చేకూరి జాజిబాబు, పాలక మండల సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రధానోపాధ్యాయులు ఉన్నారు,

డంపింగ్ యార్డును పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర-తెనాలి : బుర్రిపాలెం రోడ్డులోని డంపింగ్ యార్డును మున్సిపల్ కమిషనర్ రామ అప్పల నాయుడు మంగళవారం పరిశీలించారు. యార్డులో వర్మీ కంపోస్ట్, వెండ్రీ కంపోస్ట్ తయారీ కేంద్రాలను పరిశీలించి అధికారులకు, సిబ్బందికి తగు సూచనలు చేశారు. కుక్కల శస్త్ర చికిత్స కేంద్రాన్ని తనిఖీ చేశారు. ప్రతి రోజు ఎన్ని శస్త్ర చికిత్సలు జరుగుతున్నది వివరాలు అడిగి తెలుసుకున్నారు. యార్డు నిర్వహణ మరింత మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

విశాలాంధ్ర-ఫిరంగిపురం : పొనుగుపాడు గ్రామంలో నరసరావుపేట వారు డాక్టర్ రామలింగారెడ్డి మ్యాక్స్ విజన్ కంటి ఆస్పటల్ వారి సహకారంతో గ్రామ పెద్దల చొరవతో గ్రామ, మండల ప్రజలకు ఉచిత కంటి నేత్ర వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. కంటి వైద్యం కోసం పెద్ద సంఖ్యలో వచ్చిన బాధితులకు వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ పరీక్షల్లో కంటి ఆపరేషన్ కోసం ఎంపిక చేసిన వారికి నరసరావుపేటలో లింగారెడ్డి కంటి ఆసుపత్రికి తరలివచ్చిన వారికి ఉచిత భోజన సదుపాయం ఏర్పాటు చేస్తున్నట్లు హాస్పటల్ సిబ్బంది తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు చెప్పారు. కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-మేడికొండూరు : సమాజంలో జ్ఞానాన్ని విస్తరించేందుకు ఉద్దేశించిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మేడికొండూరు శాఖ గ్రంథాలయంలో మంగళవారం విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. చిత్రలేఖనంతో పాటు మ్యూజికల్ చైర్ పోటీలలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నట్లు గ్రంథాలయ శాఖ అధికారిని సుధారాణి తెలిపారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ స్కూలు విద్యార్థులతో పాటు ప్రధానోపాధ్యాయురాలు అనంత కుమారి పాల్గొన్నారు.

దళితులు, మైనార్టీలు, ఆదివాసీలపై దాడులు అరికట్టాలి: సీపీఐ

విశాలాంధ్ర-పెదకూరపాడు: దళితులపై మైనార్టీలు ఆదివాసీలపై దాడులను అరికట్టాలని ముగోటి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మండల కేంద్రమైన అచ్చంపేటల మంగళవారం నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి వచ్చిన తర్వాత దేశంలో దళితులు ఆదివాసీలు గిరిజనులు మైనారిటీలు ఎస్టీలపై అనేక రాష్ట్రాలలో దాడులు పెరిగాయి అన్నారు మతపరమైన దాడులు కుల వివక్ష దాడులు పెరిగాయన్నారు. ఇలాంటి దాడులను జరగకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మండల సిపిఐ కార్యదర్శి షేక్ మస్తాన్ బుజ్జి, సుభాని, సంపంగి ఏడుకొండలు, ఎస్కే ఆసాభి, ఫాతిమా, బి సామ్రాజ్యం, వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

దళిత, గిరిజన, మైనారిటీలపై దాడులను ఖండిద్దాం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ప్రధాని మోదీ పాలనలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు రక్షణ ప్రశ్నార్థకమైందని, అణగారిన వర్గాల హక్కులు హరిస్తున్నారని ప్రజాసంఘాలు, వివిధ పార్టీల నాయకులు చెప్పారు. సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం దళిత, గిరిజన, మైనారిటీలపై దాడులను ఖండిస్తూ, జనగణనలో కులగణన చేపట్టాలని కోరుతూ మంగళవారం సీపీఐ జాతీయ సమితి ఇచ్చిన పిలుపు మేరకు సీపీఐ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్ఆర్‌టీ సెంటర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. నాయకులు మాట్లాడుతూ ప్రశ్నించే వారిపై మతోన్మాదుల దాడులకు, హత్యలకు తెగబడుతున్నారని, గిరిజనుల పొట్టకొట్టేలా, అడవిబిడ్డల హక్కులను హరించేలా అడవులను, సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టేందుకు పాలకులు కుట్రలు, కుయుక్తులు పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేవారు. ఈ విధానాలు సమాజానికి, దేశానికి అత్యంత ప్రమాదకరంగా పరిణమించాయన్నారు. కేంద్రంలో నరేంద్రమోదీ అధికారంలోకి చేపట్టిన తదుపరి గత 11 ఏళ్ల కాలంలో దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలపై దాడులు మితిమీరిపోతున్నాయని ఆరోపించారు. దేశంలో మతోన్మాద పాలన సాగుతోందని, అణిచివేత, అంటరానితనం, కుల, మత వివక్షత, హింస పేట్రేగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్, సంఘపరివార్ కనుసన్నలలో భారత రాజ్యాంగం, లౌకిక, ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులు సామాజిక న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వానికి పాతర వేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 143 వెనుకబడిన కులాలు ఉన్నప్పటికీ బీసీలకు స్థానిక సంస్థలలో కేటాయించిన స్థానాలు తగ్గించడంతో వేలాది బీసీలు పదవులు కోల్పోయారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం జనగణనలో కులగణన చేపట్టి దాని ఆధారంగా స్థానాలు కేటాయించిందని, రాష్ట్రంలో కూడా అదే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండు చేశారు. సీపీఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎం.రాధాకృష్ణ, సీపీఐ పట్టణ కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, సిపిఎం నాయకులు పేరుబోయిన వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా కార్య దర్శి షేక్ సుభాని, ఆర్పీఐ నాయకులు ముత్తయ్య, ముస్లిం యూనియన్ నాయకులు షేక్ బాజీ,గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీను నాయక్, ఏఐవైఎఫ్ ఏరియా కార్యదర్శి మల్లికార్జున్,పట్టణ కన్వీనర్ రాంబాబు నాయక్, వేలూరు గ్రామ సీపీఐ కార్యదర్శి ఏలికా శ్రీనివాసరావు, నాయకులు నానా, నన్నే, చౌటుపల్లి నాగేశ్వరరావు, సీహెచ్ కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు చర్యలు : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: అంకిరెడ్డిపాలెం దాసుల కాలనీలో తక్షణం మౌలిక వసతులైన డ్రైన్లు, నీటి సరఫరాకి బోర్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం దాసులకాలనీ ప్రజల ఫిర్యాదు మేరకు తక్షణం స్పందించి, నేరుగా కాలనీలోని పలు ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించి, మౌలిక వసతుల కల్పనపై సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. వార్డ్ ల వారీగా మౌలిక వసతుల ఏర్పాటుపై తక్షణ చర్యలు తీసుకోవాలని, అందులో ప్రధానంగా డ్రైనేజి, త్రాగునీటి సరఫరాలకు అధిక ప్రాధ్యాన్యత ఇవ్వాలని ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. దాసుల కాలనీలో డ్రైన్ల నిర్మాణంకు, నీటి సరఫరాకు బోర్ ల ఏర్పాటుకు 2 రోజుల్లో ప్రతిపాదనలు పూర్తిచేసి పనులు జరిగేలా చూడాలని డిఈఈ సతీష్‌ని ఆదేశించారు. సమస్యలపై ప్రజలు అందించే ఫిర్యాదులు, అర్జీలను కూడా క్షేత్ర స్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలని, అలా కాకుండా నిర్లక్ష్యంగా ఉండే అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జీజీహెచ్‌లో తాగునీరు ఫ్రిజ్‌లు ప్రారంభం

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : జీజీహెచ్‌లో ఆసుపత్రికి వచ్చే రోగుల దాహార్తి తీర్చేందుకు 'ఇమ్మకులత నా' ఫౌండేషన్ యూఎస్ఏ ప్రెసిడెంట్ డాక్టర్ రాజా కరణం తన భార్య డాక్టర్ నిర్మల వై.కరణం జ్ఞాపకార్థం చల్లని తాగునీరు అందించే రెండు ఫ్రిజ్‌లను ఏర్పాటు చేశారు. మంగళవారం హాస్పటల్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు, సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్ జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమా శంకర్ మాట్లాడుతూ పేషంట్ల సహాయార్థం వచ్చే వారికి ఈ ఫ్రిజ్ లు ఉపయుక్తంగా ఉంటాయన్నారు. ఆస్పత్రికి వచ్చే పేషంట్ల సహాయకులు హాస్పటల్ ను తమ సొంత ఇల్లుగా భావించి పరిశుభ్రతను పాటించాలని కోరారు. హాస్పిటల్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

జన గణనలో కుల గణన చేపట్టాలి: సీపీఐ

విశాలాంధ్ర-వినుకొండ: దళిత గిరిజన మైనార్టీలపై, క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని సీపీఐ జాతీయ సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం వినుకొండ శివయ్య స్తూపం సెంటర్‌లో నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో దళితులు, గిరిజనులు, మైనార్టీలు, క్రైస్తవులపైన దాడులు పెరిగిపోయాయని, దేశంలో మతతత్వ పాలన సాగుతుందని, ఆర్.ఎస్.ఎస్., సంఘ పరివార్ కనుసన్నల్లో భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తున్నారని, ఇటీవల సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్‌పై దాడికి పాలు పడిన ఘటన ఒక మచ్చు తునక మాత్రమే అన్నారు. రాష్ట్రంలో దాదాపు 143 వెనకబడిన కులాలు ఉన్నాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కేటాయించలసిన సీట్లు తగ్గించడం వలన వేల సంఖ్యలో వారు పదవులు కోల్పోయారన్నారు. ప్రభుత్వాలు వెంటనే స్పందించి జనగణన తో పాటు కులగన నిర్వహించి బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు రాయబారం వందనం, పిన్నబోయిన వెంకటేశ్వర్లు, కొప్పరపు మల్లికార్జున, ఎస్.కె.మస్తాన్వలి, దారి వేముల మరియబాబు, షేక్ కాలేశా, షేక్ నాగూర్, షేక్ మస్తాన్ వలి పాల్గొన్నారు.

విద్యార్థులకు జానపద పాటల పోటీలు

విశాలాంధ్ర-ఫిరంగిపురం: శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు జానపద పాటలు పోటీలు మంగళవారం నిర్వహించారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు పాటల పోటీలు నిర్వహించినట్లు గ్రంథాలయాధికారి దుర్గారెడ్డి తెలిపారు. ఈ నెల 14వ తేదీన ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు 20వ తేదీతో ముగుస్తాయని ఈ సందర్భంగా గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ రకాల ఆటలు పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు చివరి రోజు అనగా 20వ తేదీన ఈ పోటీల్లో విజేతలైన వారికి ముఖ్యుల చేతుల మీదుగా బహుమతులు అందజేస్తారని గ్రంథాలయ అధికారి చెప్పారు. కార్యక్రమంలో ఫ్రాన్సిస్ మాస్టర్, లైబ్రరీ సిబ్బంది పెరికల జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిపథ్.. దేశ సేవకు అద్భుత అవకాశం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: అగ్నిపథ్.. దేశ సేవకు అద్భుత అవకాశం అని 12 ఎయిర్మెన్ సెలక్షన్ సెంటర్ కమాండింగ్ అధికారి వింగ్ కమాండర్ షేక్ యాకుబ్ అలీ అన్నారు. మంగళ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సికింద్రాబాద్ 12 ఎయిర్మెన్ సెలక్షన్ సెంటర్ ఆధ్వర్యంలో భారత వైమానిక దళంలో అవకాశాలపై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఆయన విద్యార్థులను ఉద్దే శించి ప్రసంగించారు. భారత వైమానిక దళంలో వివిధ ఉద్యోగ అవకాశాలను వివరించారు. దేశ సేవ కోసం యువత భారత వైమానిక దళంలో చేరాలని ప్రోత్సహించారు. అగ్నిపథ్ పథకం, దాని ప్రయోజనాలపై పూర్తి వివరాలను తెలిపారు. జిల్లా ఉపాధి కల్పన అధికారి డి. దుర్గాబాయి మాట్లాడుతూ అగ్నిపథ్ వంటి ఉద్యోగ అవకాశాలు యువతకు గొప్ప వరం అన్నారు. యువత ధైర్య సాహసాలకు, మేధో మదనానికి, నైపుణ్యానికి ఎంతగానో తోడ్పడతాయని చెప్పారు. పది, ఇంటర్ విద్యార్హత తో ఉద్యోగాలు పొందవచ్చని సూచించారు. ఎయిర్ ఫోర్స్, నర్సింగ్ రంగాలలోనూ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని చెప్పారు. శరీర ధారుఢ్య పరీక్షలు, రాత పరీక్షలు ఉంటాయని వాటిని ప్రణాళికా బద్ధంగా చేపట్టడం వలన విజయం సాధ్యం అన్నారు. ఇటు వంటి అవకాశాలు యువత ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి రేణుక, జిల్లా సైనిక సంక్షేమ అధికారిణి గుణశీల, వివిధ కళాశాలలు, ఉన్నత పాఠశాలల విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

వెల్త్ కంపెనీ నుంచి మల్టీ అసెట్ ఫండ్

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట : పాంటోమత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ గ్రూప్‌లో భాగమైన ది వెల్త్ అసెట్ మేనేజ్‌మెంట్ హెూల్డింగ్స్ సంస్థ కొత్తగా 'ది వెల్త్ కంపెనీ మల్టీ అసెట్ అలొకేషన్ ఫండ్'ను ప్రారంభిస్తున్నట్టు వెల్లడించింది. పేరుకు తగ్గట్లే కమోడిటీల మేళవింపుతో మల్టీఅసెట్ ఫండ్ పెట్టుబడులను ఈక్విటీలు, డెట్, కమోడిటీల్లో క్రియాశీలకంగా కేటాయిస్తున్నట్లు ఆ సంస్థ పేర్కొంది. ఈ న్యూ ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ) నవంబర్ 19న ప్రారంభమై 2025 డిసెంబర్ 3న ముగుస్తుందని వెల్త్ కంపెనీ మ్యుచువల్ ఫండ్ సీఐఓ అపర్ణ శంకర్ తెలిపారు.వైవిధ్యమైన పోర్ట్ఫోలియోతో మెరుగైన రాబడులు అందించేలా హైబ్రిడ్ మల్టీ అసెట్ అలొకేషన్ ఫండ్ను ది వెల్త్ కంపెనీ ఏఎంసీ ఆవిష్కరించిందన్నారు. ఈ న్యూ ఫండ్ ఆఫర్ నవంబర్ 19న ప్రారంభమై డిసెంబర్ 3న ముగుస్తుంది. ఇది ప్రధానంగా ఈక్విటీ, డెట్, కమోడిటీల్లో (వెండి, పసిడి) ఇన్వెస్ట్ చేస్తుందన్నారు. అనిశ్చితి నెలకొన్నప్పుడు, ద్రవ్యోల్బణం నుంచి హెడ్జింగ్ కోసం 50 శాతం వరకు కమోడిటీల్లో పెట్టుబడులు పెట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆదాయ పన్ను చట్టంపరంగా హైబ్రిడ్ ట్యాక్సేషన్ ప్రయోజనాలు ఉంటాయన్నారు.ఈ ఫండ్ దీర్ఘకాలిక సంపద సృష్టి కోసం ఈక్విటీలు, స్థిరత్వం కోసం ఫిక్స్‌డ్ ఇన్కమ్ స్కీములు, ద్రవ్యోల్బణం, హెడ్జింగ్ డైవర్సిఫికేషన్ కోసం బంగారం, వెండి లాంటి లోహాలపై ఫోకస్ చేస్తుందన్నారు. హైబ్రిడ్ ట్యాక్సేషన్ నిబంధనల ప్రకారం పన్నుల ప్రయోజనాలు ఉంటాయన్నారు. కమోడిటీలకు 50 శాతం వరకు కేటాయించే వెసులుబాటు ఉంటుందన్నారు. దీనివల్ల వివి మార్కెట్ పరిస్థితుల్లో పెట్టుబడులను సర్దుబాటు చేస్తారన్నారు.

రామలింగేశ్వరస్వామికి లక్ష బిల్వార్చన

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ మండలం కూచిపూడి గ్రామంలోని శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక బహుళ చతుర్దశి మాస శివరాత్రి సందర్భంగా కూచిపూడి గ్రామస్తుల ఆధ్వర్యంలో మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకాలు, లక్ష బిల్వార్చన, మహిళలతో సామూహికకుంకుమపూజ కార్యక్రమాలను నిర్వహించారు. పురోహితుల మంత్రాల నడుమ ఉదయం నుంచి రాత్రి వరకు ఈ కార్యక్రమాలు కొనసాగాయి. ఈ సందర్భంగా గానే కోటి వత్తులదీపారాధనను, సహస్ర దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా రామలింగేశ్వరునికి అన్నాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనటానికి రెండు తెలుగు రాష్ట్రాలలో స్థిరపడిన కూచిపూడి అగ్రహారీకులు పలువురు తరలివచ్చారుఈ కార్యక్రమాలను తిలకించడానికి కూచిపూడి తో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు

విద్యార్థులకు ఆటల పోటీలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా యలమర్రు, పెదపారుపూడి గ్రంథాలయాలలో ఆయా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్విజ్, వక్తృత్వం, చెస్, స్కిప్పింగ్, తదితర ఆటల పోటీలు నిర్వహించినట్లు ఆయా గ్రంథాలయాల శాఖ అధికారిణులు జె. విజయలక్ష్మి, ఎం వి ఎస్ లక్ష్మి, ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మజ, అంబేద్కర్, సోమేశ్వరరావు, రాజేశ్వరమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా నేస్టావియా హోం ఫైనాన్స్ ప్రారంభం

విశాలాంధ్ర-తిరువూరు : పట్టణం లో నేస్టావియా హెూమ్ ఫైనాన్స్ కార్యాలయం ఘనంగా ప్రారంభించా రు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా విచ్చేసిన స్టేట్ హెడ్ కే. ప్రదీప్ , డిప్యూటీ హెడ్ వి. వసంత్ కుమార్ , కలసి బ్రాంచ్ హెడ్ సుధాకర్ చేతుల మీది గా రిబ్బన్ కట్ చేయించి హెూమ్ ఫైనాన్స్ కార్యాలయం ప్రారంభించటం జరిగింది.ఈ కార్యక్రమం లో నేస్టావియా హెూమ్ ఫైనాన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలి : కొమ్మారెడ్డి

విశాలాంధ్ర-బంటుమిల్లి :- విద్యార్థులు అన్నిరంగాలలో ముందుండి పోటి ప్రపంచాన్ని జయించాలని కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ అన్నారు.ఈ సందర్భంగ కొమ్మారెడ్డి కిషోర్ మాట్లడుతూ గత నెలలో "కర్తవ్యమే దైవం" అనే అంశం పై శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల ఫలితాలను ఈ నెల 17 వ తేదిన ప్రకటించడం జరిగిందని కొమ్మారెడ్డి కిషోర్ మంగళవారం తెలిపారు. ఈ వ్యాస రచన పోటీలను ఆంగ్లం, తెలుగు రెండు మాధ్యమాలలో నిర్వహించడం జరిగిందన్నారు . ఈ ఫలితాలలో మండల స్థాయిలో ఆంగ్లం, తెలుగు రెండు మాధ్యమాలలోను మండల స్థాయి ప్రథమ స్థానాలు కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ విద్యార్థులు సొంతంచేసు కోవడం జరిగిందన్నరు. విజయం సాదించిన విద్యార్థులకు సత్యసాయి సేవా సమితి వారు సర్టిఫికెట్లను మరియు మెమెంటోలను పంపించడం జరిగిందన్నారు. అలాగే ఉత్తమ విలువలతో విద్యను అందిస్తున్నందుకుగాను కొమ్మారెడ్డి స్కూల్ కు కూడా మెమెంటోను శ్రీ సత్యసాయి సేవా సమితి వారు పంపించడం జరిగిందన్నరు.ఆంగ్ల మాధ్యమంలో పతకాలు సాధించిన మా విద్యార్థులు ఈ.దివిజ (10 వ తరగతి) మండల ప్రథమ స్థానం,పి.పూర్ణ చంద్రిక (10 వ తరగతి) మండల ద్వితీయ స్థానం,కె.గీతిక (9 వ తరగతి) మండల తృతీయ స్థానం,తెలుగు మాధ్యమంలో పతకాలు సాధించిన మా విద్యార్థులు పి.నాగ కార్తీక్ (10 వ తరగతి) మండల ప్రథమ స్థానం, యస్.షాలిని (8 వ తరగతి) మండల ద్వితీయ స్థానం, బి.హేమశ్రీ (8 వ తరగతి)మండల తృతీయ స్థానం సాదించి పాఠశాల పేరుప్రఖ్యాతలను రాష్ట్ర నలుమూలల చాటారని హర్షం వ్యక్తం చేశారు .ఇంతటి ప్రతిభను కనబరచిన విద్యార్థులను స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్, స్కూల్ సెక్రెటరీ మరియు కరెస్పాండెంట్ కె.యస్.వి. జి.శోభ,కొమ్మారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ కొమ్మారెడ్డి చైతన్య, డైరెక్టర్ & వైస్ ప్రిన్సిపాల్ కొమ్మారెడ్డి హరణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులును ఎన్.శ్రీనివాసరావు, తెలుగు ఉపాధ్యాయులు వి.సాంబశివరాజు, జి. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, అభినందించారు.

ఎ కన్వెన్షన్ లో ఇండియన్ ఫ్యాషన్ ఎగ్జిబిషన్ సూత్ర ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ : నగరంలోని ఎ కన్వెన్షన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన భారతదేశంలోని ప్రముఖ ఇండియన్ ఫ్యాషన్ ఎగ్జిబిషన్ సూత్రా వస్త్ర, ఆభరణాల ప్రదర్శన ను మంగళవారం అతిధులు చేతుల మీదగా ప్రారంభించారు. అద్వితీయమైన వివాహాది వేడుకలకు అవసరమైన వస్త్రాల ప్రదర్శన ప్రారంభించినట్టు సూత్ర ఎండీ ఉమేష్ మాధ్యం తెలిపారు. ఈ ప్రదర్శన కేవలం రెండు రోజులు పాటు నవంబర్ 18 మరియు 19 తేదీలలో నిర్వహిస్తున్నామన్నారు. ప్రవేశం పూర్తిగా ఉచితమని, ఈ ప్రదర్శనను ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 వరకు సందర్శకులు సందర్శించవచ్చును అన్నారు. ఈ రెండు రోజుల ప్రదర్శన హస్తకళ, లగ్జరీ మరియు చక్కదనం యొక్క అసాధాం ణ అద్భుతమైన వస్త్రాలు మరియు ఆభరణాలు ప్రముఖ డిజైనర్లు రూపొందించిన ఎన్నో రకాల దుస్తులు అందుబాటులో ఉంచామన్నారు. ఈ ప్రదర్శనలో భారత దేశం నలుమూలల నుండి సేకరించి తెచ్చిన వివాహ వేడుకలకు మరియు శీతాకాలానికి అవసరమైన అన్ని రకాల దుస్తులు, వధువుకు కావలసిన అలంకరణ సామగ్రి, డిజైనర్ దుస్తులు, ప్రత్యేక వేడుకలకు ధరించు అద్భుతమైన ఫ్యాషన్ సమకాలీన వస్త్రాలు మొదలైన ఎన్నో రకాల దుస్తులు అన్నీ ఒకేచోట అందుబాటులోకి తీసుకువచ్చినట్టు చెప్పారు. లడఖ్ సిల్క్ శారీస్, మోహెూ బొటిక్, కోల్ కతా, చిక్ ఫీట్ ఫుట్ వేర్, సదా ముంబాయి, జ్యువెల్ లక్స్, వర్ణా, జిగ్స్ కలెక్షన్స్ ముంబాయి వంటి పలు సంస్థలు పాల్గొన్నట్టు తెలిపారు. బుధవారం రాత్రి వరకు మాత్రమే ఎగ్జిబిషన్ కొనసాగుతుందని నగర వాసులందరూ సద్వినియోగపరచు కోవాల్సిందిగా కోరారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-పమిడిముక్కల: గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పమిడిముక్కల గ్రంథాలయం లో విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖనంలో పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఐనపూరు జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణుగోపాలరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తో నిత్యం గ్రంథాలయాలను దర్శించాలని ప్రతి పుస్తకం చదావలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కామన్వెల్త్ చెస్ ఛాంపియన్ షిప్ కాంస్య పతక విజేత ముసునూరి రోహిత్ ను అభినందించిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్ : మలేషియాలోని కౌలాలంపూర్ లో నవంబర్ 8 నుంచి 16 వరకు జరిగిన కామన్వెల్త్ చెస్ ఛాంపియన్ షిప్ -2025లో కాంస్య పతకం సాధించిన విజయవాడకు చెందిన చెస్ గ్రాండ్ మాస్టర్ ముసునూరి రోహిత్ లలిత్ బాబు ను ఎంపీ కేశినేని శివనాథ్ అభినందించారు. రోహిత్ లలిత్ బాబు ను ఎంపీ కేశినేని శివనాథ్ శాలువాతో సత్కరించారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో ఎంపీ కేశినేని శివనాథ్ ను విజయవాడకు చెందిన ముసునూరి రోహిత్ లలిత్ బాబు తన కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం ఎంపీ కేశినేని శివనాథ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. 15కి పైగా దేశాలకు పాల్గొన్న కామన్వెల్త్ చెస్ ఛాంపియన్ షిప్ -2025లో 9 రౌండ్లలో 7 పాయింట్ల సాధించి కాంస్య పతకం కైవసం చేసుకున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ కి ముసునూరి రోహిత్ లలిత్ బాబు వివరించారు. రోహిత్ లలిత్ బాబు ప్రతిభ, కృషి యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తుందని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

మారేడుమిల్లి ఎన్‌కౌంటర్ పై సమగ్ర విచారణ జరపాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : మారేడు పల్లిలో మంగళవారం ఎన్‌కౌంటర్ పేరిట మావోయిస్టు నాయకుడు హిడ్మా ,మరో ఐదుగురిని పోలీసులు కాల్చి చంపారు. వీరిని అదుపులోకి తీసుకొని చిత్రహింసలకు గురి చేసి కాల్చి చంపి ఎన్‌కౌంటర్ అని పోలీసులు ప్రకటించడంపై పలు అనుమానాలు కలుగుతున్నాయని దీనిపై పూర్తి స్థాయిలో న్యాయ విచారణ జరిపించాలని పౌర హక్కుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో అదుపులోకి తీసుకున్న మావోయిస్టు పార్టీ సభ్యులను వెంటనే కోర్టులో హాజరపరచాలని అదుపులో తీసుకున్న మావోయిస్టుల నాయకులను ఎన్‌కౌంటర్ చేసి చంపే ప్రయత్నం ఉన్నందున న్యాయ వ్యవస్థ జోక్యం చేసుకొని జీవించే హక్కును కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి టి.ఆంజనేయులు, వీరసం రాష్ట్ర అధ్యక్షులు అరసవల్లి కృష్ణ, మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో ఈరోజు మావోయిస్టు కేంద్ర కమిటీ నాయకుడు హిడ్మాను, అతని భార్యతో సహా ఆరుగురిని పోలీసులు ఎన్కౌంటర్ చేసి చంపటం దుర్మార్గం. పి.డి.యం రాష్ట్ర నాయకులు జీ.వి వెంకటేశ్వరరావు, పి.కే.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణంలో బీమా కవరేజ్ ను బలోపేతం చేసేందుకు బీమా గ్రామ్ ఏపిఐ కృషి

-బీమా అవగాహనా కమిటీ (ఐఏసి లైఫ్)

Life Insurance Council
Together in service

విశాలాంధ్ర-విజయవాడ: గ్రామీణ బీమా యొక్క ముఖచిత్రాన్ని మార్చివేయడానికి గాను బీమా గ్రామ్ ఏపిఐ ఒక విప్లవాత్మక మార్పుగా నిలుస్తోందని బీమా అవగాహనా కమిటీ (ఐఏసి లైఫ్) ప్రతినిధులు తెలిపారు. బీమా నియంత్రణ మరియు అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఐఆర్డిఏఐ) చే ఇటీవలనే ఆవిష్కరించబడిన బీమా గ్రామ్ ఏపిఐ, గ్రామీణ భారతదేశంలో బీమా కవరేజ్ డేటాను క్రమబద్ధీకరించడానికి మరియు అధీకృతపరచడానికి గాను రూపొందించబడిన ఒక మార్గదర్శకమైన డిజిటల్ చొరవ కార్యక్రమంగా ఉంటుందన్నారు. పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ , సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ పోస్టల్ టెక్నాలజీ చే ప్రాతినిధ్యం వహించబడుతున్న తపాలా శాఖ మరియు భారతీయ బీమా సమాచార బ్యూరో యొక్క సమన్వయ సహకారంతో నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ చే అభివృద్ధి చేయబడిన ఈ చొరవ కార్యక్రమం డేటాబేస్ మరియు ఏపిఐ (అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్‌ఫేస్) లను కలిగి ఉంటుందన్నారు. బీమా గ్రామ్ ఏపిఐ, గ్రామీణ గుర్తింపు కోసం ఏకీకృత, ధృవీకరించదగిన డేటాబేస్‌ను సృష్టిస్తూ తపాలా పిన్ కోడ్‌లను స్థానిక ప్రభుత్వ డైరెక్టరీ కోడ్‌లకు మ్యాప్ చేస్తుందన్నారు. బీమా గ్రామ్ ఏపిఐ ద్వారా, బీమాదారు సంస్థలు ఇప్పుడు పాలసీ యొక్క గ్రామీణ స్థానం యొక్క సత్వర డిజిటల్ వెరిఫికేషన్ జరిగేలా చూసుకుంటూ, సంబంధిత గ్రామ పంచాయతీ (జిపి) పేరును తిరిగి పొందడానికై సులువుగా కస్టమర్ యొక్క పోస్టల్ పిన్ కోడ్‌ను ఎంటర్ చేయవచ్చు అని చెప్పారు. భారతదేశపు గ్రామీణ భౌగోళిక ప్రాంతాలలో బీమా పెనవేతను వేగవంతం చేయడానికి గాను ఐఆర్‌డీఏఐ, భారతదేశ బీమా సంస్థలకు గ్రామీణ మరియు సామాజిక విధుల ఆదేశాలను జారీ చేసిందన్నారు. గ్రామీణంలో బీమా సదుపాయాలలో అన్న ఇబ్బందులు, గ్రామీణ సమాజాలలో భీమా పెనవేత స్థాయిని కచ్చితంగా కొలవడానికి బీమాదారు సంస్థలకు కష్టం చేస్తూ అత్యధిక గుర్తింపు పత్రాలలో గ్రామ పంచాయతీ పేరు ప్రస్తావించబడలేదు. ఇది గజిబిజిగా ఉండే మాన్యువల్ వెరిఫికేషన్ ప్రక్రియలకు దారితీసిందన్నారు. బీమా గ్రామ్ ఏపిఐ బీమాదారు సంస్థలకు విశ్వసనీయ ప్రభుత్వ మూలం నుండి గ్రామీణ బీమా డేటా యొక్క వాస్తవ-సమయపు ధృవీకరణ మరియు వెరిఫికేషన్‌ను అందిస్తుందని చెప్పారు. ఇది గ్రామీణ భౌగోళిక ప్రాంతాల నుండి ఉత్పన్నమవుతున్న బీమా పాలసీలను డిజిటల్‌గా మదింపు చేయగలిగేలా మరియు వాటి సంబంధిత గ్రామ పంచాయితీలతో కచ్చితంగా మ్యాప్ చేయగలిగేలా నిర్ధారిస్తుందన్నారు. మాన్యువల్ డాక్యుమెంటేషన్‌ను తగ్గించడంతో పాటుగా, ఇది గ్రామీణ వ్యాపార రిపోర్టింగ్ యొక్క కచ్చితత్వం, వేగం మరియు సమర్థతను కూడా పెంచుతుందని బీమా అవగాహన కమిటీ (ఐఏసి-లైఫ్) సభ్యులు అన్నారు. గ్రామీణ బీమా చేకూర్పును ముందుకు తీసుకు వెళ్లడంలోనూ మరియు గ్రామీణ ప్రాంతాల్లో బీమా పెనవేతను లోతుచేసి మరియు కొలవడంలో బీమా గ్రామ్ ఏపిఐ ఆవిష్కరణ ఒక కీలకమైన ముందడుగు అవుతుందన్నారు. బీమా గ్రామ్ ఏపిఐ భారతదేశ జీవిత బీమా చరిత్రలో ఒక విప్లవానికి నాంది పలుకుతుంది అని బీమా అవగాహన కమిటీ తెలిపింది.

ప్రర్యావరణ పరిరక్షణపై అధికారులకు, ప్రజా ప్రతినిధిలకు శిక్షణ

విశాలాంధ్ర - గుడివాడ : గుడివాడ మండల పరిషత్ కార్యాలయములో మంగళవారం దీమ్-5 క్లీన్&గ్రీన్ విలేజ్‌పై భాగంగా పర్యావరణాన్ని పరిరక్షించడం పచ్చదనాన్ని పెంపొందించడం పై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిషత్ అధ్యక్షులు గద్దే పుష్పరాణి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి విష్ణుప్రసాద్ అధ్వర్యంలో పంచాయతీ రాజ్ సంస్థలలో ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు (సర్పంచులకు, ఉప సర్పంచులు), పంచాయతీ కార్యదర్శులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమములు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శిలు, పాల్గొన్నారు.

టైలర్ కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - చల్లపల్లి : తమ తోటి టైలర్ కుటుంబం కష్టాల్లో ఉందని తెలుసుకొని వారికి ఆర్థిక సహాయం అందించారు తోటి కార్మికులు. మాజేటి సత్య సాయి బాబు భార్య సుజాత బోద కాలుతో బాధ పడుతుంది విషయం తెలుసుకున్న చల్లపల్లి టైలర్స్ అసోసియేషన్ యూనియన్ ప్రెసిడెంట్ అమీర్ బెగ్ (దర్బార్ టైలర్)రూ. 5 వేలు, గరికపాటి భార్గవ్ గోపాలకృష్ణ 1100 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ అబ్దుల్ రజాక్, వైస్ ప్రెసిడెంట్ నూర్జహా టైలర్స్ పాల్గొన్నారు.

మా అసోసియేషన్‌కు గుర్తింపు నివ్వాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ సంఘానికి గుర్తింపునివ్వాలి అధ్యక్షులు డాక్టర్ పి.శ్రీనివాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ 2017 సం"లో దాదాపు 1800 మంది ఎంప్లాయిస్ తో ఆంధ్ర ప్రదేశ్ లోని అతిపెద్ద గవర్నమెంట్ డాక్టర్స్ సంఘముగా ఏర్పడింది దీనిని మిగిలిన ఉద్యోగస్తుల సంఘాల వలె గుర్తింపు ఇవ్వాలని ప్రభుత్వానికి అనేకసార్లు విజ్ఞప్తి చేయటం జరిగిందని ప్రభుత్వము ఇప్పటివరకు ఎటువంటి చర్య తీసుకోలేదన్నారు.గవర్నమెంట్ డాక్టర్స్ పెండింగ్ ఏరియాస్ బిల్లులు చాలా ఉన్నాయి 2016 లో రివిజన్ చేయాల్సిన పి అర్ సి 2021లో చేశారన్నారు.5 సం.ల ఏరియస్ ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించవలసి ఉంది వీటికి సంబంధించిన బకాయిలన్నీ నేటికీ చెల్లించలేదు తాము అనేకసార్లు ప్రభుత్వాన్ని కలసి రిప్రజెంటేషన్ ఇచ్చిన ప్రభుత్వం స్పందించలేదు. మా సంఘంలో పీహెచ్సీ డాక్టర్లు కూడా సభ్యులుగా ఉన్నారు పీహెచ్సీ డాక్టర్ల సభ్యుల కోట పెంచమనీ

అనేకసార్లు అడిగాము కానీ స్పందన శూన్యం,గ్రామీణ ప్రాంతాలలో 50% పట్టణాలలో 30% చేశారు అదే ఇవ్వమని ఇప్పుడు కోరుతున్నాము అన్నారు.డిహెచ్‌వై ఎంప్లాయ్ కూడా మా సంఘంలో ఉన్నారు వారి సమస్యలను కూడా పరిష్కరించాలని అనేక పర్యాయాలు ప్రభుత్వంకి రిప్రజెంటేషన్ ఇచ్చినాము కానీ ప్రభుత్వము నుండి ఎటువంటి స్పందన కరువు అన్నారు. అన్ని అర్హత కలిగిన మా సంస్థ 2017 సం నుండి 18 వందల మంది వరకు ఎంప్లాయిస్ ఈ సంఘంలో ఉన్నారు.స్టేట్ గవర్నమెంట్ ఉద్యోగస్తులకు 5 సం.లకు ఒకసారి పిఆర్సి వస్తుంది ఒకవేళ అలస్యం అయితే వారికి ఐ.ఆర్ రిలీజ్ చేస్తారు మాకు పది సం.కి ఒకసారి వస్తుంది మేము ఐదు సంవత్సరాలు వెనక పడిపోయాము మా ఐదు సంవత్సరాలు 2016 నుండి 2021 వరకు ఐదు సంవత్సరాలు బకాయిలను విడుదల చేయాలని మీడియా తరపున ప్రభుత్వాన్ని కోరుతున్నాము అన్నారు. ఈ సమావేశంలో నాయకులు డాక్టర్ బాబ్జి శ్యామ్ కుమార్, జ్వలిత, పి.అనిల్ కుమార్, డాక్టర్ సరళ,ఆశ పర్వీన్,గిరీష్ బాబు, స్వర్ణ,స్వరూప్ కాంత్ తదితరులు పాల్గొన్నారు

ఎస్కార్ట్స్ కుబోటా మూడో తరం 'రైడ్-ఆన్ రైస్ ట్రాన్స్‌ప్లాంటర్‌ల' ఆవిష్కరణ

విశాలాంధ్ర -విజయవాడ (వన్ టౌన్): వ్యవసాయ రంగ పరికరాలు, నిర్మాణ యంత్రాల తయారీలో అగ్రస్థానంలో ఉన్న, ప్రముఖ ఇంజినీరింగ్ సమూహాలలో ఒకటైన ఎస్కార్ట్స్ కుబోటా లిమిటెడ్ సంస్థ, రైతుల కోసం ఒక సరికొత్త ఆవిష్కరణతో వచ్చేసింది. ఇందులో భాగంగా, సంస్థ తమ శక్తివంతమైన కుబోటా బ్రాండ్ కింద మూడవ తరం రైడ్-ఆన్ రైస్ ట్రాన్స్‌ప్లాంటర్‌లను (కేఏ 6, కేఏ 8) భారతీయ వ్యవసాయ మార్కెట్‌కు అధికారికంగా పరిచయం చేసింది. ఈ నూతన మోడల్ జపాన్‌లో అత్యంత నాణ్యతా ప్రమాణాలతో, సాంకేతిక నైపుణ్యంతో ప్రత్యేకంగా రూపొందించబడ్డాయి. అధిక ఉత్పాదకతను సాధించడానికి, యంత్రాలను నడిపే వారికి ఎక్కువ సౌలభ్యాన్ని అందించడానికి, నాటు వేయడంలో అత్యంత కచ్చితత్వాన్ని నిర్ధారించడానికి ఈ యంత్రాలు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పొలంలో పనిచేసే నిజమైన పరిస్థితులకు అనుగుణంగా ఉండే ఆచరణాత్మక అంశాలతో సమర్థవంతంగా మిళితం చేస్తాయి. యాంత్రిక పద్ధతిలో వరి నాటు వేసే పరిష్కారాలకు రైతుల నుండి డిమాండ్ క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో, ఈ నూతన నమూనాలను తెలంగాణ, తమిళనాడు, పంజాబ్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, కేరళ సహా దేశంలోని ఏడు ముఖ్యమైన రాష్ట్రాల్లో అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ కేఏ 6, కేఏ 8 ట్రాన్స్‌ప్లాంటర్‌లు ప్రత్యేకంగా ఇంధనాన్ని ఆదా చేసే (పొదుపు చేసే) శక్తివంతమైన ఇంజిన్‌ల ద్వారా పని చేస్తాయి. ఈ ఇంజిన్‌లు వరుసగా 21 హార్స్‌పవర్, 24 హార్స్‌పవర్‌ల శక్తిని విడుదల చేస్తాయి. ఈ అధిక శక్తి సామర్థ్యం కారణంగా, ఎంత కఠినమైన పొలంలోనైనా ఈ యంత్రాలు నమ్మదగిన, స్థిరమైన పనితీరును ప్రదర్శించగలవు.

స్వచ్ఛ చల్లపల్లిని సందర్శించిన లక్ష్మీకాంతం దంపతులు

విశాలాంధ్ర-చల్లపల్లి : స్వచ్ఛ చల్లపల్లిని కృష్ణాజిల్లా విశ్రాంత కలెక్టర్ బి.లక్ష్మీకాంతం దం పతులు మంగళవారం సందర్శించారు. జిల్లా కలెక్టర్ హెూదాలో గతంలో స్వచ్ఛ చల్లపల్లికి సహకారం అం దించిన ఆయన గ్రామాన్ని పరిశీలించేందుకు చల్లపల్లి వచ్చారు. స్వచ్ఛ చల్లపల్లి రథసారథులు డాక్టర్ డిఆర్కే.ప్రసాద్ - డాక్టర్ పద్మావతి దంపతులు లక్ష్మీకాంతం దంపతులకు స్వాగతం పలికారు. పదకొండేళ్ల స్వచ్ఛ చల్లపల్లి ప్రస్థానాన్ని పవర్పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా లక్ష్మీకాంతంకు వివరించారు. అనంతరం చల్లపల్లి గ్రామాన్ని ఆసాంతం పరిశీలించి, గ్రామంలో నాటిన వేలాది మొక్కలను, రహదారి వనాలను, ప్రవేశ ద్వారాలను చూశారు. కలెక్టర్గా పనిచేసిన కాలంలో మేకలడొంక వద్ద, స్మశానవాటిక ప్రాంగణంలో నాటిన దేవకాంచన, కొబ్బరిచెట్లు ఏపుగా పెరగటం చూసి సంతోషం వ్యక్తంచేశారు. మొక్కలచుట్టూ సిమె %శీ%టు దిమ్మెలను నిర్మించి మొక్కలను సంరక్షించటంపై కార్యకర్తలను అభినందించారు. సంపద తయారీకేం ద్రాన్ని పరిశీలించి వర్మికంపోస్టు తయారీని పరిశీలించారు. స్వచ్ఛ కార్యకర్తలతో మాట్లాడి వారిని అభినం దించారు.

స్కూల్ అదనపు గదులు ప్రారంభించిన జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : పట్టణంలోని ఎన్.ఎస్.పి కాలనీ నందు ఫస్ట్ వార్డ్ గర్ల్స్ స్కూల్లో 1.20 కోట్లు వ్యయంతో నిర్మించిన అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవ ఈ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు సతీమణి శ్రీమతి గోనుగుంట్ల లీలావతి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. విద్యార్థినులకు మెరుగైన వసతులు కల్పించడంలో భాగంగా ఈ అదనపు గదులను నిర్మించడం జరిగిందని, ఇది నాణ్యమైన విద్యకు దోహదపడుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి ఇస్తున్న ప్రాధాన్యతను ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అండగా ఎమ్మెల్యే గళ్లా మాధవి

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : సామాజికపరంగా, వృత్తిపరంగా ఎన్నో రకాల సమస్యల్ని ఎదుర్కొంటున్న మహిళలకు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొండంత అండగా నిలుస్తున్నారని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. మహిళల సమస్యల్ని స్వయంగా తెలుసుకొని వాటి పరిష్కారం కోసం ప్రత్యేకించి ప్రతీ మంగళవారం మహిళా ప్రజాదర్బార్ నిర్వహిస్తున్న గళ్ళా మాధవిని పార్టీ కార్యాలయంలో కలిసి అయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాజకీయంగా ఎలాంటి కుటుంబ నేపథ్యం లేకపోయినా 55 వేల మెజారిటీతో గెలిచిన గళ్ళా మాధవి ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ ప్రజలను తన కన్నబిడ్డల్లా చూసుకుంటున్నారని కొనియాడారు. గతంలో ఎమ్మెల్యేలను కలవాలంటే ఎంతో ప్రహసనంగా ఉండేదని, ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులను ప్రజలు నేరుగా కలుస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్రంలో పారదర్శక పాలన , జవాబుదారీ పాలన కొనసాగుతుందన్నారు. ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతిక్షణం ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని ఆళ్ళ హరి అన్నారు.

ఏఎన్‌యూ పీజీ, బీఈడ్, ఎల్ఎల్‌బీ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలో బీఎడ్ థర్డ్ సెమిస్టర్, పీజీ ఆర్ట్స్ అండ్ సైన్స్, ఎంబీఏ, ఎంసీఏ, ఎం.ఎడ్, ఎల్.ఎల్.బి పరీక్షలు మంగళవారం సజావుగా ప్రారంభమయ్యాయి. థర్డ్ సెమిస్టర్ పరీక్షలు 22 కేంద్రాల్లో, ఎల్.ఎల్.బి పరీక్షలు గుంటూరులో మూడు, ప్రకాశం జిల్లాలో రెండు కేంద్రాల్లో జరుగుతున్నాయి. పరీక్షల సమన్వయకర్త ఆచార్య ఎం.సుబ్బారావు ఏఎన్‌యూ క్యాంపస్‌లో పర్యవేక్షణ చేసి హాల్‌టికెట్లు, జవాబు పత్రాలు, సదుపాయాలను పరిశీలించారు. త్రాగునీరు, విద్యుత్, ఫ్యాన్లు వంటి సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలని సూచించారు. పగడ్బందీ ఏర్పాట్లతో పరీక్షలు శాంతియుతంగా జరుగుతున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు బీ.ఎడ్ 5,800, ఎం.ఎడ్ 150, ఎల్.ఎల్.బి 700, స్పెషల్ బీ.ఎడ్ 30, పీజీ ఆర్ట్స్ అండ్ సైన్స్ 3,675 మంది హాజరయ్యారు.

గ్రంథాలయంలో 'కవి సమ్మేళనం'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక బృందావన్ గార్డెన్స్ లోని మహిళా బాలల గ్రంథాలయం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఐదవ రోజు కవి సమ్మేళన కార్యక్రమం జరిగిందని ఆ గ్రంథాలయ అధికారి బి.శకుంతల తెలిపారు. కవి సమ్మేళనం లో భాగంగా కవులు ఎస్ఎం సుభాని, బండికల్లు జమదగ్ని, కొణతం నాగేశ్వరరావు, తాటికోల పద్మావతి, ఎం.సుభద్రా కృష్ణ, సయ్యద్ జానీ భాష, బొమ్మ ఉమామహేశ్వర్ రెడ్డి పాల్గొని పిల్లలకు రాగయుక్తంగా పద్యాలు పాడటం నేర్పించారు. పిల్లలకు కవితలు చదివించి వినిపించారు. వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు క్విజ్, లెమన్ అండ్ స్కూల్ ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం గ్రంథాలయ అధికారి బి. శకుంతల కవులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగి జి.గురవయ్య, ఎంపిపిఎస్ ప్రధానోపాధ్యాయురాలు పార్వతిదేవి, శివారెడ్డి, (పిహెచ్ఎస్ స్కూలు ప్రధానోపాధ్యాయుల) సరిత, గ్రంథాలయ సిబ్బంది పి.కోటేశ్వరి, పి.సుధాకర్, లక్ష్మి, గ్రంథాలయ పాఠకులు, స్కూలు విద్యార్థులు మొత్తం 60 మంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు టయోటా కిర్లోస్కర్ మోటార్ సహాయం

గుంటూరు : టయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకేఎం) ఈరోజు 2025-26 ఆర్థిక సంవత్సరానికి తన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కార్యక్రమం కింద ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ పాఠశాలలకు అవసరమైన తరగతి గది మౌలిక సదుపాయాలు, అభ్యాస సహాయ సామగ్రిని అంద జేసింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియ, జిల్లా విద్యా అధికారి సి వి రేణుక, టికెఎం సిఎస్ ఆర్ డివిజన్ సభ్యుల సమక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సిఎస్ఆర్ నిధులను అప్పగించారు.

టీకేఎం ప్రయత్నాలను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం మాట్లాడుతూ, “గుంటూరు జిల్లాలో విద్యా మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలో టీకేఎం చేస్తున్న ప్రయత్నాలను అభినందిస్తున్నాం అన్నారు. ఈ పాఠశాలలకు అందించే మద్దతు మా విద్యార్థులకు అభ్యాస, పాఠ్యేతర అవకాశాలను మెరుగుపరుస్తుందని, ఈ చొరవ విద్యా ఫలితాలపై, మన కమ్యూనిటీలలో పిల్లల సమగ్ర అభివృద్ధిపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందని మేం విశ్వసిస్తున్నాం” అన్నారు.

టయోటా కిర్లోస్కర్ మోటార్ కార్పొరేట్ వ్యవహారాలు, పాలన విభాగం హెడ్ విక్రమ్ గులాటి మాట్లాడుతూ ఈ చొరవలో భాగంగా, గుంటూరు జిల్లాలోని మంగళగిరి తాలూకాలోని 13 ప్రభుత్వ పాఠశాలలకు టీకేఎం మద్దతును అందించిందన్నారు. దీని వలన 3,600 మందికి పైగా విద్యార్థులు ప్రయోజనం పొందారని, ఆంధ్రప్రదేశ్‌లో ఈ కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభిస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పరిస్థితులను మెరుగుపరచడానికి టీకేఎం కృషి చేస్తోందని తెలిపారు. తరగతి గది మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేయడం, మధ్యాహ్న భోజనాన్ని పరిశుభ్రంగా తయారు చేయడంలో మద్దతు ఇవ్వడం, క్రీడా కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనడాన్ని ప్రోత్సహించే స్థలాలను సృష్టించడంపై ఈ చొరవ దృష్టి పెడుతుందన్నారు. పాఠశాలలను మరింత ఆకర్షణీయంగా, సమ్మిళితంగా, వృద్ధికి అనుకూలంగా మార్చడం ఈ ప్రయత్నం లక్ష్యం. మొత్తం అభ్యాస అనుభవాన్ని మెరుగుపరిచే మెరుగైన నాణ్యత గల ఫర్నిచర్‌తో మెరుగైన తరగతి గది స్థలాలు, పోషక విలువలను పెంచే పరిశుభ్రమైన భోజన తయారీ, క్రీడలలో విద్యార్థుల భాగస్వామ్యం పెరగడం ప్రారంభ ఫలితాలలో ఉన్నాయన్నారు.

బాలకృష్ణ, నరేష్ సేవలు స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర-వెల్దుర్తి: అడిగొప్పల గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ యాగంటి బాలకృష్ణ, మండల టీడీపీ యువ నాయకులు యాగంటి నరేష్‌ల సేవలు స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. దుర్గి మండలం అడిగొప్పల గ్రామానికి చెందిన విద్యార్థి మాశెట్టి భాస్కరరావుకు ఉన్నత చదువులు భారం కావడంతో విషయం తెలుసుకున్న బాలకృష్ణ, నరేష్ లు పీ-4 కుటుంబం ద్వారా విద్యార్థి చదివించేందుకు ముందుకు వచ్చారు. మంగళవారం వెల్దుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసన సభ్యులు జూలకంటి సమక్షంలో పీ-4 బంగారు కటుంబం ద్వారా విద్యార్థిని దత్తకు తీసుకున్నట్లు ప్రకటించారు. అలానే బాలకృష్ణ, నరేష్ లు చెరో రూ.50 వేల చొప్పున మొత్తం రూ.లక్ష నగదును ఎమ్మెల్యే జూలకంటి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పీ-4 విధానంలో దాతలు ముందుకు వస్తే పేదరికం దరిచేరదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనిక ఆలోచన పీ-4 బంగారు కుటుంబాలని, ఆ ఆలోచనలకు తగ్గట్లు మార్గదర్శులుగా నిలుస్తున్న దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా యాగంటి బాలకృష్ణ, నరేష్ లను ఆయన అభినందించారు.

కాలనీవాసులకు మౌలిక వసతులు కల్పిస్తా

విశాలాంధ్ర - నరసరావుపేట: పట్టణ పరిధిలోని ఉప్పలపాడు గ్రామ సమీపంలో ఉన్న ఎన్టీఆర్ కాలనీవాసులకు అన్ని రకాల మౌలిక వస్తులు కల్పించి అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అన్నారు. ఆర్ అండ్ బి మెయిన్ రోడ్డు నుండి కాలనీలోకి 85 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న బిటి రోడ్డు కు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబులు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ నరసరావుపేటలో దీర్ఘకాలంగా నిలిచిపోయిన టిట్కో గృహాలను అభివృద్ధి చేసి లబ్ధిదారులకు అందజేస్తున్నామని, ఎన్టీఆర్ కాలనీలో అన్ని రకాల మౌలికవస్తులు కల్పిస్తామని, కాలనీవాసులకు ఉపాధి కల్పించేందుకు ఆటోనగర్ నిర్మాణాన్ని త్వరలో చేపడతామని హామీ ఇచ్చారు.

బాలల హక్కులపై అవగాహన

విశాలాంధ్ర -అమరావతి: మండలంలోని గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జూపూడి గ్రామపంచాయతీలో బాలల హక్కులపై మహిళల తల్లిదండ్రులకు పంచాయతీ పెద్దలకుఅవగాహన కల్పించారు. కార్యక్రమానికి.విమల అధ్యక్షత వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సమస్త సిబ్బంది దిలీప్ కుమార్ పాల్గొని.మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి 1989లో బాలలకు నాలుగు ముఖ్యమైన హక్కులు కల్పించిందన్నారు జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు భాగస్వామ్య హక్కు, ఈ నాలుగు హక్కులు ముఖ్యమైన వన్నారు. 18 సంవత్సరాల లోపు వారందరూ బాలలే అన్నారు. తల్లిదండ్రులు పిల్లల్ని క్రమం తప్పకుండా బడికి పంపించాలన్నారు. కార్యక్రమంలో సంస్థ సిబ్బంది త్రివేణి సచివాలయ సిబ్బంది మహిళా సంఘాలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా సీఎం సహాయనిధి: కన్నా

విశాలాంధ్ర- సత్తెనపల్లి: ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ మంగళవారం తన కార్యాలయం లో అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందన్నారు. పట్టణం రఘురామ్ నగర్ ప్రజావేదిక నందు.సత్తెనపల్లి నియోజకవర్గంలోని ముఖ్యమంత్రి సహాయ నిధికి చెందిన 23మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 14,64,050 విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమం లో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నడికూడిలో ఎక్స్ ప్రెస్ రైళ్లను నిలపాలి

విశాలాంధ్ర - దాచేపల్లి : పల్నాడు జిల్లాలో ఉన్న మొట్ట మొదటి జంక్షన్ అయిన నడికూడి స్టేషన్ లో పలు ఎక్స్ ప్రెస్ రైళ్ళను నిలపాలని కేంద్ర ప్రభుత్వాన్ని పలువురు నాయకులు కోరారు. ఈ మేరకు వారంతా మంగళవారం స్టేషన్ కు వెళ్ళి మాస్టర్ కు వినతిపత్రం అందజేశారు. డెల్టా, నర్సాపూర్, ఇంటర్ సిటీ, వందేభారత్ రైళ్ళను నడికూడి జంక్షన్ లో ఆపాలని దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులకు సూచించారు. దీని కోసం పల్నాడు జిల్లాలోని ప్రజాప్రతినిధులు కూడా తగిన చొరవ చూపాలని కోరారు. వారిలో కూటమి నాయకులు, పల్నాడు బలహీనవర్గాల ఐక్య వేదిక నాయకులు, నాయకురాలు నాగమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ నాయకులు ఉన్నారు.

వృద్ధాశ్రమంలో విశ్రాంత ఉద్యోగుల అన్నదానం

విశాలాంధ్ర-వినుకొండ: విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం వారి ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా స్థానిక వెల్లటూరు రోడ్డులోని గుమ్మడి వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. భువనగిరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ. విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం సభ్యుల సహాయ సహకారాలతో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా మంగళవారం గుమ్మడి వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు గుమ్మడి వెంకటేశ్వర్లు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నాప్రగడ వెంకటేశ్వరరావు, తిరువాయి పాటి శేషయ్య, గుడిపాటి సాంబశివరావు, ఎం.వి. శర్మ తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

విశాలాంధ్ర- అమరావతి: మండలంలోని మండేపూడి గ్రామ శివారులో గల పొలాలలో పల్నాడు జిల్లా ఎస్.పి ఆదేశాల మేరకు, సత్తెనపల్లి డి.ఎస్.పి ఆధ్వర్యంలో అమరావతి ఎస్సై అమీర్.అలాగెపోలీసు సిబ్బందితో పేకాట ఆడేవారిపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా నలు గురు వ్యక్తులను, అదుపులోకి తీసుకుని వారివద్దవున రూ.1575 నగదును సీజ్ చేసి కేసు నమోదు చెసినట్లు తెలిపారు. ఎస్.ఐ.అమీర్.మాట్లాడుతూ మండల పరిధిలో ఎవరైనా అసాంఘీక కారక్రమాలకు, బెట్టింగ్‌లకు, పేకాటలు నిర్వహించినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోనున్నట్లు.తెలిపారు